అనుదినం జనపక్షం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
1
శుక్రవారం 21 ఏప్రిల్ 2023

పద్మశాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షునికి అభినందనలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

తెలంగాణ ప్రాంత పద్మశాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన మచ్చ ప్రభాకర్‌రావుకు జాతీయ చేనేత ఐక్యవేదిక, పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో అభినందనలు తెలిపారు. గురువారం స్థానిక సంఘ భవనంలో సంఘ సమావేశం నిర్వహించారు. జాతీయ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు దాసరి రమేష్, రాష్ట్ర కార్యదర్శులు మోర ఆశన్న, కామన్ విట్టల్, రాష్ట్ర సహాయ కార్యదర్శులు గాజుల హన్మాండ్లు తదితరులు ప్రభాకర్‌రావుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు దాసరి ఆశన్న, హన్మండ్ల ఈరన్న, దంతేల వినోద్, అలిశెట్టి భాస్కర్, రాష్ట్ర మీడియా కార్యదర్శి కుర్ర నరేష్, యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడాల దశరథ్, ఎన్నం నందకుమార్, గాజంగుల రాము, యువజన విభాగం కార్యదర్శి బండ శ్రీనివాస్, పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బూర్ల శంకరయ్య , పెంట వెంకన్న, తాలూకా పద్మశాలి సంఘం సీనియర్ ఉపాధ్యక్షులు అనుముల ఊశన్న పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ - తాంసి

కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ శ్రీకాంత్ అన్నారు. గురువారం మండలంలోని గిరిగాం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏండ్లు నిండిన వారందరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని, ఆశా, ఆరోగ్య కార్యకర్తలు ఒక రోజు ముందుగానే ఆహ్వాన పత్రికలను, క్యాంపు నిర్వహించే ప్రదేశాన్ని తెలియజేయాలని పేర్కొన్నారు. సర్పంచులు, కార్యదర్శులు, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సహాయ సహకారాలు అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డా.వడ్డారపు అశ్విని, ఆరోగ్య విస్తీర్ణాధికారి లింగంపల్లి జ్ఞానేశ్వర్, పర్యవేక్షకులు బి.గంగాధర్, ఎంఎల్‌హెచ్‌పి సంధ్యారాణి, ఆరోగ్య కార్యకర్త సరస్వతి, ఆప్తాల్మిక్ అసిస్టెంట్ స్వప్న, శ్రీకాంత్, ఉపకేంద్రాల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎండ..ప్రచండ..!

- జిల్లాను భయపెడుతున్న భానుడి ఉగ్రరూపం
- తలమడుగులో అత్యధికంగా 44.3డిగ్రీలు నమోదు
- వడదెబ్బతో పిట్టల్లా రాలుతున్న జనం
- జాగ్రత్తలే కాపాడుతాయంటున్న వైద్యులు

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను ఎండలు భయపెడుతున్నాయి. రోజురోజుకు భానుడు ఉగ్రరూపం దాల్చుతుండటంతో జనం బెంబేలెత్తిపోతున్నారు. ఎండదెబ్బకు తాళలేక అస్వస్థతకు గురవుతూ ఆస్పత్రుల పాలవుతున్నారు. మరికొందరు ఈ తీవ్రతను తట్టుకోలేక వడదెబ్బ తగిలి ప్రాణాలొదులుతుండటం జిల్లాలో సూర్యుడి ప్రతాపానికి అద్దం పడుతోంది. గత వారం రోజులగా ఉమ్మడి జిల్లాలో ఎక్కడో ఓ చోట వడదెబ్బతో ప్రాణాలు వదలడం జనాలను భయాందోళనకు గురిచేస్తోంది. ఎండ తీవ్రతకు ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ఇంటి నుంచి కాలు బయటపెట్టలేని పరిస్థితి ఉంది. ఇంట్లో ఉన్నా ఏసీలు, కూలర్లు లేనిదే ప్రశాంతత లేకుండా పోయింది. గురువారం ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండల కేంద్రంలో అత్యధికంగా 44.3డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా మంచిర్యాల జిల్లా కొమ్మెరలో 43.9డిగ్రీలు నమోదు కావడం జిల్లాలో భానుడి ప్రతాపాన్ని తెలియజేస్తోంది.



నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి, ఆదిలాబాద్‌టౌన్

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అంటేనే అనూహ్య వాతావరణానికి పెట్టింది పేరు. ఎప్పుడు ఏ సమయంలో వాతావరణంలో మార్పులు సంభవిస్తాయో అంతుచిక్కని పరిస్థితి. తాజాగా జిల్లాలో ఎండల ప్రభావం కూడా అదే మాదిరి కనిపిస్తోంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు భానుడు భగభగ మండుతుండగా.. సాయంత్రం సమయంలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురవడం వాతావరణ మార్పులను సూచిస్తోంది. గత వారం రోజులుగా జిల్లాలో 40డిగ్రీల పైనే ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో జనం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కిందటేడాది 46డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కావడం చర్చనీయాంశంగా మారింది. ఈ ఏడాది సైతం అదే పరిస్థితులు పునరావృతమవుతాయా అనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అత్యవసర పనులు ఉన్నా బయటకు వెళ్లేందుకు జంకుతున్నారు. మధ్యాహ్నం సమయంలో జనం ఇండ్లకే పరిమితం కావడంతో ప్రధాన రోడ్లు, కూడళ్లు నిర్మానుష్యంగా కనిపిస్తున్నారు. కరోనా కాలంలో తలెత్తిన పరిస్థితి తాజాగా కనిపిస్తోంది. ఓ దశలో రాష్ట్రంలోనే ఉమ్మడి జిల్లాలో ఎండల తీవ్రత అధికంగా నమోదు కావడం ఇక్కడి పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. సాయంత్రం 6గంటల తర్వాతే జనం బయటకు వస్తుండటంతో మార్కెట్ ప్రాంతాలు జన సంచారంతో కళకళలాడుతున్నాయి.

ఉమ్మడి జిల్లాలో గత ఐదు రోజులుగా నమోదవుతున్న ఉష్ణోగ్రతలు

తేదీ	గరిష్ట ఉష్ణోగ్రతలు
16.04.2023	37.08డిగ్రీలు
17.04.2023	41.03డిగ్రీలు
18.04.2023	42.05డిగ్రీలు
19.04.2023	43.03డిగ్రీలు
20.04.2023	44.03డిగ్రీలు

చిరువ్యాపారుల అవస్థలు..!

కష్టించి పనిచేస్తేనే కానీ పూటగడవని పేదలు, చిరువ్యాపారులు ఎండ తీవ్రతకు తాళలేకపోతున్నారు. రోడ్ల పక్కన చిరువ్యాపారం చేసుకొని జీవించే అనేక మంది పేదలకు అధిక ఉష్ణోగ్రతలు అవరోధంగా మారుతున్నాయి. గొడుగుల సాయంతో వ్యాపారం నిర్వహిస్తూ జాగ్రత్తలు పడుతున్నారు. వీరితో పాటు భవన నిర్మాణ కార్మికులు, రోజువారీ కూలీలు, వ్యవసాయ కూలీలు, వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు ఎండల తీవ్రత వారి ఉపాధిపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తోంది. పల్లెల్లో వేసవి దుక్కులు, వ్యవసాయ పనులు సైతం మందగించాయి. వివిధ మార్కెటింగ్ పనుల నిమిత్తం బయటకు వెళ్తున్న యువత కూడా భానుడి ప్రతాపానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో వీలైనంత జాగ్రత్తలు తీసుకోవడమే మేలని వైద్యులు చెబుతున్నారు. తరుచూగా నీళ్ల తాగడం, పండ్ల రసాలు తీసుకోవడంతో పాటు ఎండ సమయంలో బయటకు వెళ్లకూడదని సూచిస్తున్నారు. అస్వస్థతకు గురైతే వైద్యులను సంప్రదించాలని చెబుతున్నారు. ఎండ నుంచి రక్షణ చర్యలు తీసుకోవడమే ఉత్తమమని పేర్కొంటున్నారు.

సాయంత్రం ఉరుములు..!

ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎండలతో బెంబేలెత్తుతున్న జనాలను రాత్రి సమయంలో ఉరుములు, మెరుపులు భయపెడుతున్నాయి. గత నాలుగు రోజులుగా అనూహ్యంగా వాతావరణంలో మార్పులు చోటుచేసుకోవడంతో రాత్రి వేళలో వర్షం కురుస్తోంది. దీంతో కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యం తడిసిపోయే అవకాశం ఉండటంతో రైతులు ఆఘమేఘాల మీద పొలాలకు పరుగులు తీస్తూ వాటిని కాపాడుకునేందుకు అష్టకష్టాలు పడుతున్నారు. మధ్యాహ్నం వేడి, సాయంత్రం చల్లని వాతావరణం కారణంగా జనాలు ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరవుతున్నారు.

నస్పూర్‌లోని అంబేడ్కర్ కాలనీకి చెందిన వృద్ధుడు కొప్పర్తి రాజం(60) వడదెబ్బతో మృతి చెందాడు. రోజు మాదిరిగానే కూలి పనులకు వెళ్లి సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చి రాత్రి నిద్రించారు. వడదెబ్బతో తీవ్ర అస్వస్థతకు గురై బుధవారం మరణించినట్లు కుటుంబ సభ్యులు చెబుతున్నారు.

లక్ష్మణచాంద మండలంలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన పడిగెల రవి(45) వడదెబ్బతో మృతి చెందాడు. ఉపాధిహామీ పనిలో భాగంగా రోజు మాదిరిగానే స్థానిక చెరువులో మట్టి తవ్వకం కోసం వెళ్లాడు. పని చేస్తున్న సమయంలోనే అస్వస్థతకు గురై అక్కడికక్కడే మరణించడంతో ఆయన కుటుంబంలో విషాదం నెలకొంది.

విద్యార్థినులకు ఎంసెట్ స్టడీ మెటీరియల్ అందజేత



నవతెలంగాణ-నిర్మల్

జిల్లా కేంద్రంలోని సోఫీనగర్ కేజీబీవీలో విద్యార్థినులకు ఎంసెట్ స్టడీ మెటీటీరియల్‌ను కలెక్టర్ వరుణ్‌రెడ్డి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన సివిల్ సర్వీసెస్ ఎగ్జామ్స్‌కు ఎలా ప్రిపేర్ అయ్యారో అనుభవాలను, ప్రిపేర్ అయ్యే విధానాలు విద్యార్థినులకు వివరించారు. విద్యార్థులు ఎటువంటి మానసిక ఒత్తిడి లేకుండా, ప్రశాంతంగా, ఏకాగ్రతతో ప్రతిరోజు కనీసం 16 గంటల పాటు ఎగ్జామ్ కోసం ప్రిపేర్ అవ్వాలని సూచించారు. ప్రతి రోజు చదివిన అంశాలపై పరీక్ష ద్వారా మదింపు చేసుకోవాలన్నారు. అలాగే వారాంతపు పరీక్షలు రాయాలని తెలియజేశారు. నెల రోజుల పాటు ఇలా కష్టపడితేనే విజయం వరిస్తుందని, కష్టపడిన వారే విజేతలు అవుతారని అన్నారు. విద్యార్థినులు చదువుతున్న విషయాలలో వచ్చిన సమస్యలు, సందేహాలను ఎప్పటికప్పుడు విషయ నిపుణులతో చర్చించి, నివృత్తి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీఈఓ రవీందర్‌రెడ్డి, జిల్లా కేజీబీవీ సమన్వయకర్త శ్రీదేవి, జిల్లా సైన్స్ అధికారి వినోద్ కుమార్, ప్రత్యేక అధికారులు లత, సుజాత పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి మృతవీరుల స్ఫూర్తితో పోరాడాలి

నవతెలంగాణ-ఖానాపూర్

ఇంద్రవెల్లి మృతవీరుల స్ఫూర్తితో మరిన్ని పోరాటాలు చేయాలని సిపిఐ-ఎంఎల్ ప్రజాపంథా ఉమ్మడి జిల్లా కార్యదర్శి నంది రామయ్య అన్నారు. గురువారం స్థానిక విశ్రాంతి భనంలో మృతవీరులకు ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంద్రవెల్లి పోరాటం ఆదివాసుల హక్కులు, భూమి కోసం జరిగిందన్నారు. ప్రభుత్వం అమానుషంగా జరిపిన కాల్పుల్లో అమాయక గిరిజన బిడ్డలు మరణించారన్నారు. ఈనాటికీ ఆదివాసీ గ్రామాల్లో మౌలిక సౌకర్యాలు కల్పించలేదని, భూమి సమస్యలు పరిష్కారం కాలేదని, హక్కులు కాల రాస్తున్నారని అన్నారు. ఆదివాసీ చట్టాలు అమలుకు నోచుకోవటంలేదని, పోడు హక్కుల కోసం, ఆదివాసుల చట్టాల అమలు కోసం అమరుల స్ఫూర్తితో మరో పోరాటం కోసం సిద్ధం కావాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అంకుష్‌రావు పటేల్, కుంచపు ఎల్లయ్య, మోహన్, బాదు, లచ్చన్న, శ్రీనివాస్, మునువార్ వర్మ, లింగక్క, భాగ్య, నారాయణ పాల్గొన్నారు.

ఆర్జీయూకేటీ విద్యార్థినికి ఇంటెన్షిప్ ఫెల్లోషిప్

నవతెలంగాణ-బాసర

ఆర్జీయూకేటి యూనివర్సిటీలో తృతీయ సంవత్సరం విద్యనభ్యసిస్తున్న షేక్ షమీమున్‌కు టిఆర్ అనంతరామయ్య ఎడ్యుకేషనల్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్ సంస్థ ఇంటెన్షిప్ ఫెల్లోషిప్ వచ్చినట్లు గురువారం డైరెక్టర్ సతీష్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని షేక్ షమీమున్‌ను డైరెక్టర్ అభినందించారు. ఇంటెన్షిప్ ఫెలోషిప్ ద్వారా నెలకు రూ.24వేలు అందుకోనున్నట్లు పేర్కొన్నారు. యూనివర్సిటీ విద్యార్థులకు ఇలాంటి అవార్డులు రావడం మిగతా విద్యార్థులకు స్ఫూర్తినిస్తుందన్నారు. కార్యక్రమంలో మెటల్లర్జీ అండ్ మెటీరియల్ ఇంజనీరింగ్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ అజయ్, అసోసియేట్ డీన్ సృజన పాల్గొన్నారు.

చంద్రబాబు జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-కాగజ్‌నగర్

టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను గురువారం కాగజ్‌నగర్‌లో ఘనంగా నిర్వహించారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆ పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు జి ఆనంద్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి పాటు పడ్డారన్నారు. రాబోయే రోజుల్లో రెండు తెలుగు రాష్ట్రాలలో అధికారంలోకి రావడం ఖాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పి సురేష్‌కుమార్, ఎల్ మధుకర్, జె దేవేందర్, వై శ్రీనివాస్, చల్లూరి శంకర్, గులాబ్‌రావు, సమ్మాగౌడ్ పాల్గొన్నారు.

26న చలో మహబూబాద్ విజయవంతం చేయాలి

ఆసిఫాబాద్ : వికలాంగుల హక్కుల రక్షణ కోసం వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఈ నెల 26న చేపట్టిన చలో మహబూబాద్ విజయవంతం చేయాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎంఎస్పీ కన్వీనర్ రేగుంట సాగర్ కోరారు. గురువారం జిల్లా కేంద్రంలో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగుల హక్కుల రక్షణ కోసం ఈ నెల 26న మహబూబాబాద్‌లో వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అధ్యక్షతన సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వికలాంగుల పెన్షన్ రూ.6000కు పెంచాలని, ప్రభుత్వ ఉద్యోగాలలో ప్రత్యేక హోదా కేటాయించాలని డిమాండ్ చేశారు. వికలాంగుల హక్కుల రక్షణ కోసం ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా నుండి పెద్ద ఎత్తున వికలాంగులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు విష్ణుమోహన్, రాజేష్, శంకర్, ధోను, తరుణ్, గజానంద్, మహేందర్, బన్నంమూర్తి పాల్గొన్నారు.

అంకుసాపూర్‌లో వైద్యశిబిరం

కాగజ్‌నగర్ రూరల్ : అంకుసాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని నారాపూర్ గ్రామంలో సిర్పూర్ పేపర్ మిల్స్ స్పర్శ సోషల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం వైద్యశిబిరం నిర్వహించారు. సర్పంచ్ సిడాం జంగు శిబిరాన్ని ప్రారంభించారు. అవసరం ఉన్న వారికి డాక్టర్ రవి కిరణ్ వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. మిల్లు యూనిట్ హెడ్ ఏకే మిశ్రా, జీఎం ఎంఎస్ గిరీ, హెచ్ఆర్ నాగరాజు, ఇందారపు రాజేశ్వర్‌రావు సందర్శించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వెంకట్‌లక్ష్మీ, మంజుల, ఆశా, అంగన్వాడీ వర్కర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆదివాసీ మహిళలను జైల్లో పెట్టిన ఘనత కేసీఆర్‌ది

- అధికారంలోకి రాగానే భూ పట్టాలు పంపిణీ చేస్తాం
- వైఎస్ఆర్‌టీపీ వ్యవస్థాపక అధ్యక్షురాలు షర్మిల
- ఇంద్రవెల్లి గిరిజన మృతవీరులకు నివాళులు



నవతెలంగాణ- ఇంద్రవెల్లి

ఆదివాసీ మహిళలను జైల్లో పెట్టిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని వైఎస్ఆర్‌టీపీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. తాము అధికారంలోకి రాగానే పోడు భూములకు పట్టాలు పంపిణీ చేస్తామని భరోసా ఇచ్చారు. గురువారం జిల్లాకు వచ్చిన ఆమె ఇంద్రవెల్లి గిరిజన మృతవీరుల స్థూపం వద్ద ఘనంగా నివాళు లు అర్పించారు. అంతకుముందు ఆదివాసులు డోలు, తుడుం వాయిస్తూ సంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో ఆమె మాట్లాడారు. నాటి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ ఆదివాసుల కోసం అటవీహక్కుల చట్టం తీసుకొస్తే..నేటి ముఖ్యమంత్రి పోడు హక్కుల కోసం పోరాడిన వారిని జైల్లో వేస్తున్నారని ధ్వజమెత్తారు. మహిళలను కూడా చూడకుండా జైల్లో వేసిన ఘనత ఈ ముఖ్యమంత్రికే దక్కుతుందని విమర్శించారు. వైఎస్ఆర్‌టీపీ అధికారంలోకి రాగానే అమరవీరుల సాక్షిగా ఆరు నెలల్లో 3.30లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాలు అందజేస్తామని హామీనిచ్చారు. జలియన్ వాలాబాగ్‌లో తెల్లదొరలు కాల్చి చంపితే స్వరాష్ట్రంలో జల్, జంగిల్, జమీన్ కోసం పోరాడిన ఆదివాసులపై అప్పటి పాలకులు తుపాకీ గుళ్లతో పిట్టలను చంపినట్లు చంపేశారని ఆవేదన వ్యక్తం చేశారు. నాటి ముఖ్యమంత్రి వైఎస్ఆర్ ఒకే దఫాలో రైతుల రుణాలను మాఫీ చేస్తే కేసీఆర్ రెండు సార్లు అధికారంలోకి వచ్చినా ఇచ్చిన హామీలు నిలబెట్టుకోలేకపోయారని ఎద్దేవా చేశారు. వైఎస్ఆర్ ప్రవేశపెట్టిన అనేక పథకాలు ప్రజాదారణ పొందాయని గుర్తుచేశారు. కేసీఆర్ మాత్రం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరిస్తున్నారని మండిపడ్డారు. ఇంటికో ఉద్యోగం కల్పిస్తామని చెప్పిన కేసీఆర్ కుటుంబంలో మాత్రం ముగ్గురికి ఉద్యోగాలు వచ్చాయని, ఇదేనా బంగారు తెలంగాణ అంటే అని ప్రశ్నించారు. గిరిజనులకు 10శాతం రిజర్వేషన్ కల్పిస్తామని మోసం చేశారని, రాష్ట్రంలో 19లక్షల మంది దళితులు ఉంటే ఇప్పటి కేవలం 32వేల మందికి మాత్రమే దళితబంధు పథకం అందించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏపూరి సోమన్న, కాంగ్రెస్ నాయకుడు వెడ్మ బొజ్జు, తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు బుర్సా పోచయ్య, మానవ హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి ఆత్రం భుజంగ్‌రావు, మానవహక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి ఆత్రం భుజంగ్‌రావు, సిడాం భీంరావు, బొంత ఆశారెడ్డి, తొడసం నాగోరావు, పుర్క బాపురావు పాల్గొన్నారు.

షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

రూ.10 లక్షల ఆస్తినష్టం

నవతెలంగాణ - రెబ్బెన

మండలంలోని నంబాల గ్రామంలో బుధవారం రాత్రి విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో రైతు పూదరి రాజయ్య ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఘటన సమయంలో ఇంటిలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఘటనలో 70 క్వింటాళ్ల పత్తి, వెండి, బంగారు ఆభరణాలు, రూ.20 వేల నగదు, టీవీ, ఫ్రిజ్ ఇతర వస్తువులు అగ్నికి పూర్తిగా కాలిబూడిదయ్యాయి. సుమారు రూ.10 లక్షల వరకు ఆస్తినష్టం జరిగినట్టు బాధిత కుటుంబం గోడు వెల్లబోసుకుంది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆత్రం సక్కు గురువారం కాలిపోయిన ఇంటిని పరిశీలించి రాజయ్య కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా కల్పించారు. బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజయ్య కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, ప్రభుత్వం తరపున నష్టపరిహారం అందిస్తామని హామీ ఇచ్చారు. జరిగిన నష్టాన్ని అంచనా వేయాల్సిందిగా తహసీల్దార్‌ను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ జుమ్మిడి సౌందర్య ఆనంద్, జెడ్పీటీసీ వేముర్ల సంతోష్, తహసీల్దార్ మల్లికార్జున్, సింగిల్‌విండో ఛైర్మన్ సంజీవ్, నంబాల సర్పంచ్ సోమశేఖర్, వైస్ ఎంపీపీ గజ్జెల సత్యనారాయణ, ప్యాక్స్ వైస్ చైర్మన్ రంగు మహేష్, ఎంపీటీసీ శ్రీనివాస్, ఈదులవాడ సర్పంచ్ భీమేష్, బీఆర్ఎస్ నాయకులు మల్లేష్, రవి, అన్నపూర్ణ అరుణ, సుదర్శన్, మురళీ, సంజీవ్ పాల్గొన్నారు.



వీఓఏలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి

- నిరవధిక సమ్మెకు సీపీఐ(ఎం) మద్దతు



నవతెలంగాణ- ఖానాపూర్

ఐకెపి వివోఏలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు శంభు అన్నారు. గురువారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు ఆయన మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరవధిక సమ్మెకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. వివోఏలు క్షేత స్థాయిలో మహిళా గ్రూపుల ఏర్పాటు, వాటి పటిష్టత, ఆర్థికంగా ఎదుగుదలలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. గ్రామ సంఘం గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా ప్రతి నెల వేతనాలు వ్యక్తిగత ఖాతాకు చెల్లించాలన్నారు. అర్హులైన వివోఏలకు సీసీలుగా ప్రమోషన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగెల్లి నర్సయ్య, తెలంగాణ ఐకెపి వివోఏ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షులు లావణ్య, కార్యదర్శి గంగాధర్, నరేష్ పాల్గొన్నారు.

దిలావర్‌పూర్ : నర్సాపూర్(జి) మండల కేంద్రంలో ఐకేపీ వివోఏల డిమాండ్స్ పరిష్కరించాలని గురువారం నిరవధిక సమ్మె చేపట్టారు. 20 సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వివోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వివోఏలు క్రిష్ణవేణి, మీనా, కవిత, శోభ, అనిల్‌కుమార్, సాయన్న, రామాగౌడ్, సాయి, ప్రవీణ్, రంజీత్, సురేష్, రవి, అశోక్, లావణ్య రాజు, పద్మ గంగన్న పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదంతో ఆందోళన



నవతెలంగాణ-ఖానాపూర్‌రూరల్

మండలంలోని పాత ఎల్లాపూర్ గ్రామ శివారులోని మామిడి తోటలో బుధవారం అర్ధరాత్రి సమయంలో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. హఠాత్తుగా జరిగిన ఈ అగ్ని ప్రమాదంతో గ్రామస్తులు ఆందోళన చెందారు. అదే సమయంలో ఈదురు గాలులు వీచడంతో గ్రామస్తులంతా భయపడుతూ ఆరు బయటనే ఉండిపోయారు. వెంటనే సమాచారం అందుకున్న అగ్నిమాపక కేంద్రం సిబ్బంది హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని మంటలు ఆర్పడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ప్రమాదంలో అల్లెపు పీటర్‌కు చెందిన మామిడి తోటలో ఎనిమిది చెట్లు దగ్ధమయ్యాయి. రూ.30వేల వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని బాధితుడు తెలిపాడు. వెంటనే స్పందించి భారీ అగ్ని ప్రమాదాన్ని నివారించిన అగ్నిమాపక సిబ్బందికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

ఇండ్ల స్థలాలున్న వారికి రూ.10లక్షలు ఇవ్వాలి



నవతెలంగాణ-ఖానాపూర్

ఇండ్ల స్థలాలున్న వారికి ఇంటి నిర్మాణం చేపట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.10లక్షలు ఇవ్వాలని సీపీఐ-ఎంఎల్ ప్రజాపంథ ఉమ్మడి జిల్లా కార్యదర్శి నందిరామయ్య అన్నారు. గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం తహసీల్దార్ రాజమోహన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ పిలుపులో భాగంగా ఇళ్ల స్థలాలు లేనివారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ఇంటి జాగా ఉన్నవారికి రూ.10లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో పేదవాళ్ల బతకడం కష్టంగా మారిందన్నారు. తినడానికి తిండి కట్టుకోవడానికి బట్ట ఉండడానికి ఇల్లు లాంటి కనీస సౌకర్యాలు కోసం అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని పేర్కొన్నారు. రెక్కలు ముక్కలు చేసుకునే బడుగు జీవులకు నిలువ నీడలేని పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఇళ్ల స్థలాలు, ఇంటి నిర్మాణ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ-ఎంఎల్ ప్రజాపంథా నాయకులు మడావి అంకుశరావు, కుంచపు ఎల్లయ్య, అడ్డగట్ల శంకర్, గోనే లచ్చన్న, మచ్చ శ్రీనివాస్, మునువార్ వర్మ, పెందూర్ మోహన్, నారాయణ పాల్గొన్నారు.

కడెం : ఇంటి జాగా ఉన్నవారికి రూ.10లక్షలు ఇవ్వాలని, ఇంటి స్థలం లేని వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఐ-ఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి నంది రామయ్య మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు దాసండ్ల సుదర్శన్, ప్రభాకర్, రత్నాల సరిత, దుర్గం రమాదేవి, రాజశేఖర్, వైష్ణవి, జయలక్ష్మి, వర్షిత, రాజారావు పాల్గొన్నారు.

మనిషి ఎదుగుదలలో చదువు కీలకపాత్ర

పెంచికల్‌పేట్ : చదువు మనిషి ఎదుగుదలలో కీలకపాత్ర పోషిస్తుందని ఎంపీడీఓ గంగాసింగ్ అన్నారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో విజ్ఞాన్ సోషల్ యాక్టివిటీస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా కోఆర్డినేటర్ నాగేశ్వర్‌రావు ఎంపీడీఓ గంగాసింగ్‌తో కలిసి విజ్ఞాన్ సొసైటీ గ్రామ సభ్యులకు పలుకలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతోనే అంధకారాన్ని తొలగించవచ్చుని, చదువు అనేది ప్రతి ఒక్కరికి అవసరమని పేర్కొన్నారు. విజ్ఞాన్ వారి ఉచిత అక్షరజ్ఞాన కేంద్రంలో వయసు దాటి బడికి వెళ్లని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో విజ్ఞాన్ జిల్లా సిబ్బంది గణపతి, ఎల్లూరు సర్పంచ్ దుర్గం రాజన్న, మండల కోఆప్షన్ సభ్యుడు సాజిద్, విజ్ఞాన్ గ్రామ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ముగిసిన అగ్నిమాపక శాఖ వారోత్సవాలు

నవతెలంగాణ-ఖానాపూర్ రూరల్

వారం రోజులపాటు జరిగిన అగ్నిమాపక శాఖ వారోత్సవాలు గురువారంతో ముగిశాయి. ముగింపు సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మెన్ అంకం రాజేందర్ మాట్లాడారు. అగ్నిమాపక సిబ్బంది అగ్ని ప్రమాదాలు సంభవించిన సమయంలో తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజల ఆస్తులను, ప్రాణాలను కాపాడుతారని వారి సేవలను కొనియాడారు. ఎక్కడ ఎలాంటి అగ్ని ప్రమాదం చోటు చేసుకున్న వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు. ముందు జాగ్రత్తలు పాటించాలని, ప్రధానంగా రైతులు తమ భూమి చదును సమయంలో చెత్తను కాల్చే ముందు జాగ్రత్తలు పాటించి ఎలాంటి నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

ఈ నెలాఖరులోగా పనులు పూర్తి చేయాలి

నవతెలంగాణ-నేరడిగొండ

ఈనెల ఆఖరిలోగా మన ఊరు మనబడి పనులను పూర్తి చేయాలని జిల్లా సెక్టోరల్ అధికారి జే.నారాయణ అన్నారు. మన ఊరు మనబడి పనుల పర్యవేక్షణలో భాగంగా గురువారం నేరడిగొండ మండల కేంద్రం లోని ఉన్నత పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాల బుగ్గారం (బి), వడూరు ఉన్నత పాఠశాల, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మన ఊరు మనబడి పనులను వేగవంతం చేయాలని అన్నారు. అదనపు తరగతి గదుల నిర్మాణం లేని పాఠశాలలో ఈనెల ఆఖరిలోగా పనులన్ని పూర్తి చేయాలని సంబంధిత గుత్తేదారులకు సూచించారు. విద్యార్థుల పరీక్షలు రాస్తున్న విధానాన్ని పరిశీలించారు. ఆయన వెంట డిప్యూటీ ఇంజనీర్ సునీల్, సీఆర్పి సురేందర్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, గుత్తేదారులు కృష్ణ, జ్ఞానేశ్వర్ ఉన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలని ధర్నా



నవతెలంగాణ-సిరికొండ

తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ గురువారం మండల కేంద్రంలోని మొదటి వార్డు కాలనీ వాసులు, మహిళలు ప్రధాన రోడ్డుపై ఖాళీ బిందెలతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అయిదు రోజుల నుండి తాగడానికి నీరు లేక నాన ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. అధికారులు గ్రామ పంచాయతీ సిబ్బంది పట్టించుకోవడం లేదని అన్నారు. మిషన్ భగీరథ నీరు బురదమయంగా వస్తున్నాయని అన్నారు. ట్యాంక్‌ను శుభ్రం చేయడం లేదని ఆరోపించారు. తాగునీటి సమస్య పరిష్కరించాలని లేకుంటే పెద్ద ఆందోళన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మొదటి వార్డు మెంబర్ ఎగ్గిడి నడ్పి మల్లేష్, కాలనీవాసులు సురేష్, ప్రవీణ్, సుభాష్, సంతోష్, అక్తర్ పాష పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీల సంఖ్యను పెంచాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

ఉపాధి హామీ చట్టంలో కూలీల సంఖ్యను పెంచాలని, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆదిలాబాద్ గ్రామీణ మండలం జందాపూర్ గ్రామంలో చేపడుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టంలో కూలీల సంఖ్యను పెంచాలని సూచించారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి కూలీకి వంద రోజుల పని దినాలను కల్పించాలని అన్నారు. గ్రామాలలో నీటి నిలువలు పెంచడం, కాలువలు, చెరువుల పూడిక తీత పనులు, తదితర పనులను చేపట్టాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఇతర సంబంధిత సిబ్బంది పర్యవేక్షించాలని సూచించారు. వేసవి నేపథ్యంలో కూలీలకు టెంట్, తాగునీరు, మెడికల్ కిట్ అందుబాటులో ఉంచాలని అన్నారు. అనంతరం గ్రామ నర్సరీని పరిశీలించి, మొక్కల పెరుగుదలను పరిశీలించారు. వచ్చే హరితహారంలో అవసరమైన మొక్కలను లక్ష్యానికి లక్ష్యం మేరకు సిద్ధం చేయాలని సూచించారు. వేసవి నేపథ్యంలో మొక్కలు చనిపోకుండా నిరంతరం నీరు అందించాలని, గ్రీన్ మ్యాట్ వంటివి ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారుఫెఫ

ఐఎఫ్‌టీయూ జాతీయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా అపర్ణ, శ్రీనివాస్ ఎన్నిక

నవతెలంగాణ-కడెం

భారత కార్మిక సంఘాల సమాఖ్య జాతీయ 7వ మహాసభలు ఏప్రిల్ 16, 17, 18 తేదీలలో ఆంధ్రప్రదేశ్ తిరుపతిలో విజయవంతంగా నిర్వహించారని నిర్మల్ జిల్లా అధ్యక్షులు సునారికారి రాజేష్ అన్నారు. గురువారం మండలంలో కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిరుపతి మహాసభలో జాతీయ అధ్యక్షురాలుగా ఢిల్లీకి చెందిన అపర్ణ ఎన్నుకున్నారు. అదేవిధంగా మంచిర్యాలకు చెందిన టి. శ్రీనివాస్‌ను ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం జాతీయ నాయకుల గురించి మాట్లాడుతూ విప్లవ విద్యార్థి సంఘం పీడీఎస్‌యూ నుండి అనేక పోరాటాలు నిర్వహించి, నిర్బంధాలు ఎదురుకొంటూ, కేసులో జైలు జీవితాలు గడిపి అంచెలంచెలుగా ఎదుగుతూ జాతీయ స్థాయిలో ప్రధాన బాధ్యతలు ఇచ్చి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం వారికిచ్చిన గౌరవ గుర్తింపుని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షులు భూక్య విలాస్, ఐఎఫ్‌టీయూ నిర్మల్ జిల్లా కోశాధికారి దుర్గం లింగన్న పాల్గొన్నారు.

ఐకేపీ వీఓఏల నిరవధిక సమ్మె

నవతెలంగాణ-తాంసి

ఐకేపీ వీఓఏలు తమ సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ గత మూడు రోజులుగా మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయం ఆవరణలో నిరవధిక సమ్మె చేస్తున్నారు. ఈ సందర్భంగా వీఓఏ సంఘం అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలో గ్రామ స్థాయిలో రాష్ట్ర వ్యాప్తంగా 17,606 మంది వీఓఏలు పనిచేస్తున్నారని అన్నారు. గత 19 సంవత్సరాల నుండి మహిళ అభ్యున్నతికి పనిచేస్తున్నామని అన్నారు. కానీ పనికి సరైన గుర్తింపు లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని అన్నారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, రూ.10లక్షల సాదరణ బీమా, ఆరోగ్య బీమా కల్పించాలని అన్నారు. ఐడీ కార్డులు ఇవ్వాలని అర్హులైన వీఓఏలకు సీసీలుగా ఉద్యోగోన్నతి కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వీఓఏ దత్తు, నవిందర్, శ్రీనివాస్, పుషలత, దేవన్న, మహేందర్, రాములు ఉన్నారు.

మైనార్టీలకు రంజాన్ తోఫా పంపిణీ

నవతెలంగాణ-ముథోల్

మండలంలోని తరోడ గ్రామంలో గురువారం పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా మైనార్టీ సోదరులకు రంజాన్ తోఫాను స్థానిక సర్పంచ్ శ్వేత రవికిరణ్ గౌడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడారు. పండుగలు ప్రజల ఐక్యతకు ప్రతీకలని అన్నారు. ప్రతి ఒక్కరూ గౌరవించుకోవాలని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి పాటుపడుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు బండారి గంగాధర్, ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

సదర్‌మాట్ కాలువపై తుమ్మ చెట్లను తొలగించాలి

నవతెలంగాణ-ఖానాపూర్

సదర్‌మాట్ కాలువపై ఏపుగా పెరిగిన తుమ్మ చెట్లను తొలగించాలని గురువారం మాజీ ఆత్మ కమిటీ చైర్మెన్ రాజారెడ్డి ఎమ్మెల్యే రేఖ నాయక్ కు విన్నవించారు. సదర్‌మాట్ కాలువపై పెరిగిన తుమ్మ చెట్లతో రైతులకు రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే తక్షణమే ఎంపీడీఓకు ఫోన్ చేసి ఉపాధి హామీ కూలీల చేత తుమ్మ చెట్లను తొలగించి, రైతులకు సౌకర్యవంతంగా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు ఖానాపూర్ మండల ప్రజాప్రతినిధులు ఉన్నారు.

ట్రాన్స్‌జెండర్స్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

నవతెలంగాణ-నిర్మల్

వేసవికాలంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని పట్టణ సీఐ మల్లేష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని శివాజీ చౌక్‌లో గురువారం ట్రాన్స్ జెండర్ సిరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణానికి వివిధ గ్రామాల నుండి ప్రజలు వస్తుంటారని, వేసవిలో దాహార్తి తీర్చేలా చలివేంద్రం ఏర్పాటు చేసి సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని మరిన్ని సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టి ఆదర్శంగా నిలువాలని అన్నారు. కార్యక్రమంలో ట్రాన్స్ జెండార్‌లు పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి అమరుల స్ఫూర్తితో భూపోరాటాలకు సిద్ధం కావాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

భూమికోసం, భుక్తికోసం ఎర్రజెండా నాయకత్వంలో పోరాడి అసువులు బాసిన ఇంద్రవెల్లి అమరులకు సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ ఘనమైన నివాళి అర్పించింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ మాట్లాడుతూ భూమికోసం, పెత్తందారుల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ఎర్రజెండా నాయకత్వంలో జరిగిన ఇంద్రవెల్లి పోరాటంలో పోలీస్ కాల్పుల్లో అసువులు బాసిన అమర వీరుల సాక్షిగా ఆదివాసులు, పేదలు భూపోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. అటవీ భూములు సాగుచేసుకుంటున్న ఆదివాసులకు, ఇతర పేదలకు వెంటనే హక్కుపట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. కేంద్రప్రభుత్వం ఉట్నూర్ కేంద్రంగా గిరిజన యూనివర్సిటీ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికి ఆదివాసులకు సరైన విద్య వైద్యం లభించడం లేదంటే పాలకులు సిగ్గుపడాలని అన్నారు. హక్కులు అడుగుతే రావు, పోరాడితేనే వస్తాయని ఇంద్రవెల్లి పోరాటం రుజువు చేసిందని అన్నారు. ఆదివాసులు, పేదలు భూముల కోసం పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అన్నమొల్ల కిరణ్, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ ఆశన్న, ఆర్.సురేందర్, పవర్ జితేందర్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

- నిర్మల్ జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి



నవతెలంగాణ-నిర్మల్

జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులను గురువారం జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి పరిశీలించారు. నూతన కలెక్టరేట్ భవన నిర్మాణ సముదాయాన్ని, రోడ్డు పనులను పరిశీలించి, రోడ్డు కిరువైపుల మొక్కలు నాటాలని, ఐమాస్ లైట్స్, టవర్స్, డివైడర్స్, ట్రాన్స్‌ఫార్మర్స్ త్వరగా ఏర్పాటు చేయాలని అన్నారు. నూతన కలెక్టరేట్ నిర్మాణం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. పనులలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని అన్నారు. కలెక్టరేట్ చుట్టూ మొక్కలు నాటాలని అన్నారు. వాహనాలు పార్కింగ్ పరిశీలించి తగు సూచనలు సలహాలు చేశారు. ఎల్లపల్లి గ్రామంలోని డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించి, ఏమైనా పెండింగ్ పనులు మిగిలి ఉంటే త్వరగా పూర్తి చేయాలని అన్నారు. బైల్ బజార్ సమీపంలోని హిందూ శ్మశాన వాటికను సందర్శించి శ్మశాన వాటికలో జరుగుతున్న నిర్మాణ పనుల గురించి సంబంధిత కాంట్రాక్టర్‌ను వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ధర్మసాగర్ చెరువు ప్రాంతాన్ని పరిశీలిస్తూ పార్క్ ఏర్పాటు చేయాలని, చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని అన్నారు. సుందరీకరణ పనులు చేపట్టాలని అన్నారు. చెరువు చుట్టుపక్కల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. సిద్దాపూర్‌లోని నర్సరీ ఫిల్టర్‌బెడ్‌ను సందర్శించి, నర్సరీలో ఉన్న మొక్కలు పరిశీలించి, ఎన్ని రకాల మొక్కలు ఉన్నాయో అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫిల్టర్ బెడ్ పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ సుభాష్ చందర్, ఆయా శాఖల అధికారులు ఉన్నారు.

ఎంపీపీ క్వార్టర్‌లో దొంగల బీభత్సం

నవతెలంగాణ-ఉట్నూర్

ఎంపీపీ పంద్రా జైవంత్ రావ్‌కి ఇచ్చిన ఐటీడీఏ క్వార్టర్‌లో బుధవారం అర్ధరాత్రి దొంగలు పడి బీభత్సం సృష్టించిన, ఘటన మండల కేంద్రంలోని ఎంపీపీ క్వాటర్స్‌లో చోటు చేసుకుంది. ఎస్సై భరత్ సుమన్, ఎంపీపీ పంద్రా జైవంత్‌రావ్ తెలిపిన వివరాల ప్రకారం... మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో ఐటీడీఏ క్వాటర్ ఏ12ను ఎంపీపీకి కేటాయించారు. ఎంపీపీ క్వాటర్స్‌కు వస్తు వెళ్తుంటాడు. బుధవారం అర్ధరాత్రి వర్షం పడే సందర్భంలో ఈదురుగాలులు బలంగా విస్తున్నాయి. దీనికి తోడుగా కరెంట్ లేకపోవడంతో ఇదే అదును సమయం అనుకోని దొంగలు ఎంపీపీ క్వాటర్‌కి ఉన్న తలుపుని పగలగొట్టి, ఇంట్లో బీరువాలో ఉన్న రూ.20వేల నగదును తీసుకెళ్లారు. పక్కన క్వాటర్‌లో కేశవ్ కూడా ఇంటిలో లేకపోవడంతో ఆయన నివాసంలో కూడా తలుపులు పగలకొట్టారు. సీసీ కెమెరా ఉన్న విషయం తెలుసుకున్న దొంగలు సీసీ కెమెరాను వారి వెంట తీసుకెళ్లారు. ఈ విషయం గురువారం ఉదయం పని చేసేందుకు వచ్చిన పని మనిషి ఎంపీపీ క్వాటర్ తలుపులు పగలగొట్టి ఉన్న విషయం చూసి ఎంపీపీకి సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకుని బిరువాను పరిశీలించి, వివరాలు సేకరించినట్లు ఎస్సై భరత్ సుమన్ తెలిపారు. ఎంపీపీ పంద్రా జైవంత్ రావ్ ఇచ్చిన పిర్యాదు



మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఎంపీపీ క్వాటర్ దొంగలు పడ్డ విషయం తెలుసుకున్న ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ అధ్యక్షుడు జాదవ్ శ్రీరామ్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు దాసండ్ల ప్రభాకర్, బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేష్, ఎంపీపీని కలిసి వివరాలు తెలుసుకున్నారు. అదే విధంగా ఎమ్మెల్యే రేఖా నాయక్ ఎంపీపీకి ఫోన్ చేసి మాట్లాడినట్టు తెలిపారు.

ఐకేపీ వీఓఏలను పర్మినెంట్ చేయాలి



నవతెలంగాణ-దిలావర్‌పూర్

ఐకేపీ వీఓఏలను పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్ అన్నారు. గురవారం మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో చేపట్టిన నిరవధిక సమ్మెలో పాల్గొని ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఐకేపీలో పని చేస్తున్న 17 వేల మంది ప్రారంభించే నిరవధిక సమ్మెకి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. నిర్మల్ జిల్లా వ్యాప్తంగా మూడు రోజులుగా సమ్మె నిర్వహించడం జరుగుతుందని అన్నారు. క్షేత్ర స్థాయిలో డ్వాక్రా మహిళా గ్రూపుల ఏర్పాటులో, వాటి పటిష్టతలో, ఆర్థికంగా ఎదుగుదలలో వీఓఏలు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. వీరికి కేవలం రూ.3వేల 9వందలు మాత్రమే గౌరవ వేతనం ఇస్తున్నారన్నారని అన్నారు. రోజు రోజుకు వారికి పని భారం పెరుగుతూ, తీవ్రమైన రాజకీయ ఒత్తిడులకు గురవుతున్నారని అన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద భీమా సౌకర్యం ఏమీ లేకుండా అభద్రతతో బతుకులు ఈడుస్తున్నారని అన్నారు. గుర్తింపు కార్డులు కూడా ఇవ్వలేదని అన్నారు. బ్యాంక్ లింకేజీలు, 8 రకాల ఆన్ లైన్ సేవలు చేయడం, ప్రభుత్వం ఎలాంటి సర్వేలు చేపట్టినా కాదనకుండా చేసినా కూడా ప్రభుత్వం దృష్టిలో కనీస గుర్తింపు కూడా లేదని అన్నారు. గ్రామ సంఘం గ్రేడింగ్ తో సంబంధం లేకుండా ప్రతీ నెల వేతనాలు వ్యక్తిగత ఖాతాలో జమ చేయాలని అన్నారు. అర్హులైన వీఓఏలకు సీసీలుగా ప్రమోషన్స్ ఇవ్వాలని జాబ్ చార్ట్‌తో సంబంధం లేని పనులతో సహా ఇతర పనులను చేయించరాదని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించలేదని, ఆన్‌లైన్ సేవలు ఆపేసినా పట్టించుకోలేదని, ప్రభుత్వం వీఓఏ సమస్యలపై సవతి తల్లి ప్రేమ చూపిస్తోందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఐకేపీ వీఓఏలు నిరవధిక సమ్మె చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఐకేపీ వీఓఏల సమస్యలు పరిష్కరించి వాళ్ల కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు. లేనిపక్షంలో చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఐకేపీ వీఓఏ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సారుగు సాయన్న, దిలావర్‌పూర్ మండల అధ్యక్షులు గౌతమి, కార్యదర్శి లక్ష్మీ, ఉపాధ్యక్షులు ముత్యం, సంజయ్, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

పాత నేరస్తులపై నిఘా పెట్టాలి

- వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

వార్షిక తనిఖీల్లో భాగంగా ఆదిలాబాద్ వన్‌టౌన్ పట్టణ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి గురువారం సందర్శించి, తనిఖీ నిర్వహించారు. మొదటగా ఆదిలాబాద్ డీఎస్పీ ఉమేందర్, వన్‌టౌన్ సీఐ సత్యనారాయణ ఎస్పీకి పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం ఎస్పీ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఎస్పీ పోలీస్ స్టేషన్ కార్యాలయంలోని, లాకప్, స్టేషన్ రైటర్, రిసెప్షన్ సెంటర్, స్టేషన్ పరిసరాలు, సిబ్బంది వాహనాలను, స్టేషన్ ఆవరణలో ఉన్న వివిధ కేసులకు సంబంధించిన వాహనాలను, సిబ్బంది వేచి ఉండే ప్రదేశాన్ని, పోలీస్ స్టేషన్ నిర్వహణలో సిబ్బంది వ్యవహరిస్తున్న తీరును క్షుణ్ణంగా పరిశీలించి, సిబ్బందికి తగు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న కేసుల ప్రస్తుత స్థితిగతులను, కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను తెలుసుకొని తీసుకోవాల్సిన చర్యలపై సిబ్బందికి సూచనలు చేశారు. రిసెప్షన్ సెంటర్‌ను సందర్శించి. రిసెప్షన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల వ్యవహరించాల్సిన తీరును, ప్రజలకు పోలీసులపై నమ్మకం పెంపొందించే విధంగా తీసుకోవాల్సిన పద్ధతులను, గత మూడు నెలలుగా రిసెప్షన్ సెంటర్‌కు వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల పరిష్కారాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పాత నేరస్తులపై నిరంతరం నిఘాను కొనసాగించాలని తెలిపారు. పెండింగ్ కేసులను త్వరగా దర్యాప్తు పూర్తి చేసి



ఛార్జిషీట్ న్యాయస్థానంలో దాఖలు చేయాలని సూచించారు. పరారీలో ఉన్న నిందితులను వెంటనే అరెస్ట్ చేయడానికి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, స్టేషన్ రికార్డులను ఫైళ్లను క్రమపద్ధతిలో ఉంచుకోవడానికి 5 ఎస్ విధానాన్ని పాటించి, పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డీఎస్పీ వి.ఉమేందర్, ఒకటో పట్టణ సత్యనారాయణ, ఎస్సైలు హరిబాబు, ఆశోక్, కరీం, ఆశోక్, సిబ్బంది పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఈనెల 26న ఆదిలాబాద్ జిల్లాకు టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రానున్నట్లు, ఆ పర్యటనను నాయకులు విజయవంతం చేయాలని మాజీ మంత్రి రామచంద్రారెడ్డి తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ నాయకులతో కలిసి రేవంత్‌రెడ్డి పర్యటన వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి పర్యటనను పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని అన్నారు. మండల స్థాయి నుండి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతు రుణమాఫీ చేస్తామని తెలిపారు. అన్ని పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిస్తామని పేర్కొన్నారు. ప్రజలకు భరోసా కల్పించే విధంగా కాంగ్రెస్ పాలన సాగుతుందన్నారు. సమావేశంలో జెడ్పీటీసీలు గోక గణేష్‌రెడ్డి, మల్లెపూల నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జీ గండ్రత్ సుజాత, నాయకులు నరేష్ జాదవ్ పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు సన్మానం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని గ్రామ పంచాయతీల్లోని పారిశుధ్య కార్మికులకు జిల్లా అధ్యక్షులు పాయల శంకర్ గురువారం జిల్లా పార్టీ కార్యాలయంలో సన్మానం చేశారు. గ్రామ పంచాయతీల్లోని పారిశుధ్య కార్మికులు రాత్రనక పగలనక కష్టపడి పని చేస్తూ గ్రామాల్లోని ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. కానీ వారికి సరైన గుర్తింపు లేక కనీస వేతనాలు ఇవ్వకుండా నాన యాతన పడుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఈ దోపిడీని ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-సిరికొండ

మండలంలోని పొన్న గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాధవ్‌పటేల్ మాతృమూర్తి అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సి.రామచంద్రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ నాయకుడు జాదవ్ నరేష్‌లు గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఇమామ్, మైనారిటీ చైర్మెన్ రంజాన్, ఎస్టీ సెల్ జిల్లా వైస్ చైర్మెన్ ప్రవీణ్ పాల్గొన్నారు.

పేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సాజిద్ ఖాన్ ఆధ్వర్యంలో ముస్లిం నిరుపేదలకు నిత్యావసర సరకులను పంపిణీ చేశారు. గురువారం పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలు ముస్లిం కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందజేశారు. రంజాన్ పండుగను నిరుపేదలు సైతం సుఖ సంతోషాలతో నిర్వహించుకోవాలనే ఉద్దేశంతో రంజాన్ పండుగ గిఫ్ట్ ప్యాకేజీలను అందజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

వీఓఏల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-లక్ష్మణచాంద

వీఓఏల సమస్యలు పరిష్కారించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం కండ్లకు గంతలు కట్టుకొని మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు. సీఐటీయూ మండల అధ్యక్షురాలు లలిత మాట్లాడుతూ వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి, రూ.26 వేల వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. వీఓఏల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అర్హులైన వారికి ప్రమోషన్లు ఇవ్వాలని కోరారు. రూ.10 లక్షల భీమా సౌకర్యం కల్పించి, వీఓఏల కుటుంబాలకు భరోసా ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వీఓఏ మండల అధ్యక్షులు ప్రభాకర్, ఉపాధ్యక్షులు దశరత్, మండల వీఓఏలు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు ఎద్దు మృత్యువాత

నవతెలంగాణ-సిరికొండ

పిడుగుపాటుకు ఎద్దు మృత్యువాత పడ్డ సంఘటన మండలంలోని చింతగూడ గ్రామంలో చోటు చేసుకుంది. బాధితుడు పుర్క జంగు బాపు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం రాత్రి వర్షం కురవడంతో ఇంటి ముందు కట్టేసి, వారు ఇంట్లో పడుకున్నారు. తెల్లారి లేసి చూసే సరికి ఎద్దు చనిపోయి ఉందని తెలిపారు. ఎద్దు విలువ రూ.40 వేల వరకు ఉంటుందని అన్నారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధిత రైతు కోరాడు.

సైబర్ నేరాల పట్ల అవగాహన

నవతెలంగాణ-ముథోల్

మండల కేంద్రంలోని రబీంద్రా ఉన్నత పాఠశాలలో గురువారం ముథోల్ ఎస్సై సాయి సాయికిరణ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. సైబర్ నేరగాళ్ల అనేక రకాలుగా మభ్యపెట్టి అకౌంట్లలో ఉన్న డబ్బులను తీసుకుంటున్నారని దీనిపై విద్యార్థులు, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఎవరికి వచ్చిన ఓటీపీలను షేర్ చేయవద్దని అన్నారు. అడ్డదిడ్డమైన యాప్‌లను డౌన్‌లోడ్ చేయవద్దని పేర్కొన్నారు. ఎవరైనా ఫోన్ చేసి బ్యాంకు ఖాతా వివరాలను చెప్పాలని అడిగినప్పుడు అలాంటి ఏవి చెప్పకూడదని తెలిపారు. ఎవరైనా అకౌంట్ నుంచి డబ్బులు తీసుకున్న వెంటనే 1930కి కానీ 100కు కాల్ చేయాలని అన్నారు. విద్యార్థులు చదుదువుపై శ్రద్ధపెట్టి ఉన్నత ఫలితాలు సాధించి, తల్లిదండ్రులు కన్న కలలను సహకారం చేయాలని ఆకాంక్షించారు. పెద్దలపట్ల గౌరవంతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆసంవారి సాయినాథ్, కరస్పాండెంట్ రాజేందర్, డైరెక్టర్ పోతన్న యాదవ్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
www.navatelangana.com
సమగ్ర తెలుగు దినపత్రిక
మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
3
శుక్రవారం 21 ఏప్రిల్ 2023

24న చలో ఎంపీడీఓ కార్యాలయం

జన్నారం : మండలంలోని పొన్కల్ గ్రామపంచాయతీ పరిధిలోని బుడగ జంగాల కాలని, సుందరయ్య కాలనీలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ఈ నెల 24న చలో ఎంపీడీఓ కార్యాలయం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కనికరం అశోక్ తెలిపారు. గురువారం మండలంలోని బుడుగ జంగాల కాలని, సుందరయ్య నగర్ కాలనిల్లో సీపీఐ(ఎం) నాయకులు పర్యటించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కాలనీలలో కనీస సౌకర్యాలు కూడా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ రెండు ఎస్సీ కాలనీలు కావడంతో పాలకులు వీటిపై కపట ప్రేమను చూపుతున్నారన్నారు. ఈ కాలనీలు వెలిసి ఇప్పటికీ 15 సంవత్సరాలు గడుసున్నప్పటికీ కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో పాలకులు విఫలం చెందారన్నారు. ఈ కాలనీలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే, పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, మగ్గిడి జయ, కూకటికారి బుచ్చన్న, పూస వేర్ల రాజన్న, అబ్దుల్లా, ప్రమీల, సత్తవ్వ, శంకరమ్మ, వెంకటమ్మ, జయలక్ష్మి పాల్గొన్నారు.

సివిల్ జీఎంకు ఘన సన్మానం

నవతెలంగాణ-నస్పూర్

సివిల్ జనరల్ మేనేజర్ రమేష్ బాబు ఏప్రిల్ 30వ తేదీన పదవి విరమణ పొందుతున్న సందర్భంగా శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి.సంజీవరెడ్డి మేనేజర్ కార్యాలయంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ రమేష్ బాబు సింగరేణి సంస్థకు చేసిన సేవలను గుర్తు చేస్తూ సివిల్ విభాగంలో వారు తీసుకొచ్చిన నూతన పద్ధతులు సంస్థ అభివృద్ధికి ఎంతో దోహదం చేశాయని అన్నారు. పదవీ విరమణ తర్వాత వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం త్యాగరాజు, ఏరియా ఇంజనీర్ రమేష్ బాబు, ఇందారం ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీనివాస్, ఏజీఎం ఫైనాన్స్ మురళీధర్, అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షులు అబ్దుల్ ఖాదీర్, శ్రీరాంపూర్ ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ పురుషోత్తమరెడ్డి, ఆర్కే5,6 గ్రూప్ గనుల ఏజెంట్ ఏవీ రెడ్డి, డీజీఎంలు అరవింద రావు, శివ రావు, చిరంజీవులు పాల్గొన్నారు.

పంటల నమోదు పక్కాగా నిర్వహించాలి

నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్

రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలను ఏఈఓలు పక్కాగా నమోదు చేయాలని జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని చింతగూడ గ్రామంలో గురువారం సర్వే నెం.20లో రైతులు ఏఏ పంటలు వేశారో పరిశీలించి ఆన్‌లైన్‌లో నమోదు చేయించారు. రైతులతో మాట్లాడుతూ గ్రామాలకు వచ్చే ఏఈఓలకు రైతులు సహకరించి, తప్పనిసరిగా ఏఈఓల వద్ద ఆన్‌లైన్‌లో పంటల వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రతీ రైతు ఎఈఓల వద్ద ఎంత విస్తర్ణంలో ఏ పంటలు సాగు చేస్తున్నారు అనే వివరాలను తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలన్నారు. వ్యవసాయోత్పత్తులు చేతికొచ్చే సమయంలో ప్రభుత్వం ఏయే పంటల కొనుగోలుకు ఎన్ని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలనేది ఈ వివరాల ఆధారంగానే జరుగుతున్నారు. ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలనే అవగాహన అధికారులకు కలుగుతుందని అన్నారు. ఎరువులు, క్రిమిసంహారక మందుల అవసరత వంటి వివరాలు పక్కాగా తెలుస్తాయని పేర్కొన్నారు. అనంతరం చింతగూడ రైతువేదికను పరిశీలించారు. రైతు వేదిక ద్వారా రైతులకు తగు సూచనలు సలహాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి రామక్రిష్ణ, ఏఈఓ యువరాణి, ఉపసర్పంచ్ లెండుగురె ఆనంద్, మహేష్, హర్షద్ పాల్గొన్నారు.

ఏరియా ఆస్పత్రిలో ఎస్‌టీపీ ప్రారంభం

నవతెలంగాణ-రామకృష్ణాపూర్

పట్టణంలోని స్థానిక సింగరేణి ఏరియా ఆస్పత్రిలో ఎస్‌టీపీ (సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్)ను గురువారం సివిల్ కార్పొరేట్ జీఎం సీహెచ్ రమేష్‌బాబు, మందమర్రి మోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏరియా ఆస్పత్రిలో వెలువడే మురికి నీటిని శుద్ధిచేసి మొక్కల పెంపకానికి ఈ ప్లాంట్ ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం ఏరియా ఆస్పత్రి ఆవరణలో మొక్కలను నాటి, ఆస్పత్రి వార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం ఓదెలు, ఫారెస్ట్ ఆఫీసర్ రమణారెడ్డి, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ అక్బర్‌అలీ, టీబీజీకేఎస్ స్ట్రక్చర్ కమిటీ మెంబర్ శంకర్‌రావు, ఏజీఎం ఈఎం.నాగరాజు, పర్సనల్ మేనేజర్ (ఎంఎం) ఎస్.శ్యాంసుందర్, డీవై సీఎంఓ డాక్టర్ ఉష, డీజీఎం సివిల్ శ్రీనివాస్, డీజీఎం వర్క్ షాప్ నరసింహారాజు, కాసిపేట ఏజెంట్ రాజేందర్, కేకే గ్రూప్ ఏజెంట్ రాందాస్, ఎన్విరాన్మెంటల్ ఆఫీసర్ ప్రభాకర్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటం చేద్దాం



నవతెలంగాణ-తాండూర్

గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రజలు ఐక్య పోరాటానికి సిద్ధం కావాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు మేకల దాస్ అన్నారు. సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా పోరు యాత్ర గురువారం తాండూర్ గ్రామంలో కొనసాగింది. బెల్లంపల్లి నియోజకవర్గ కార్యదర్శి రేగుంట చంద్రశేఖర్ ప్రాతినిధ్యం వహిస్తున్న పోరు యాత్రలో దళ సభ్యులు దాగం మల్లేష్, శాలిగామ సంతోష్, గుండ చంద్ర మాణిక్యం, బియ్యాల ఉపేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేకల దాస్ మాట్లాడుతూ బెల్లంపల్లి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి పోరాడేందుకు సీపీఐ గ్రామ గ్రామాన ప్రజాపోరు యాత్ర నిర్వహిస్తుందని తెలిపారు. కేంద్రంలో రాష్ట్రంలో నేటి పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడే సమయం ఆసన్నమైందన్నారు. నేటి రాచరిక పాలనలో సామాన్యులు జీవనం కొనసాగించలేని పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. నిత్యవసర వస్తువులపై ధరల నియంత్రణ లేకపోవడంతో ప్రజలు దుర్భర జీవితాన్ని గడపాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ సహాయ కార్యదర్శి మామిడాల రాజేషం, జిల్లా సమితి సభ్యులు అక్కపల్లి బాపు పాల్గొన్నారు.

ఉమ్మడి రాష్ట్రాభివృద్ధి ఘనత చంద్రబాబుదే

నవతెలంగాణ-జన్నారం

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని 9 సంవత్సరాలు పాలించి అభివృద్ధి చేసిన ఘనత నారా చంద్రబాబు నాయుడిదేనని టీడీపీ ఖానాపూర్ నియోజకవర్గ నాయకురాలు జుగునాక సునీత, ఆదిలాబాద్ పార్లమెంటరీ పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి రాజేశ్వర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో నారా చంద్రబాబు నాయుడు 73వ పుట్టినరోజు వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లను బ్రెడ్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తామన్నారు. ఎన్టీ రామారావు, నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండి ఎస్సీ, ఎస్టీ, బీసీ బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు నేరుగా అందించిన ఘనత వారికే దక్కుతుందన్నారు. ఐటీడీఏలు ప్రవేశపెట్టి గిరిజనులను ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చేసిన ప్రధాత ఎన్టీఆర్ అన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జన్నారం మండల ప్రధాన కార్యదర్శి ఉప్పుల విజయ్ పాల్గొన్నారు.

కొక్కిరాల ట్రస్ట్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ

నవతెలంగాణ-మంచిర్యాల

రంజాన్ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు నిరుపేద ముస్లిం మహిళలకు రంజాన్ కానుకను అందజేశారు. గురువారం హైటెక్ సిటీలోని ప్రేమ్ సాగర్‌రావు నివాస ముందు రంజాన్ కానుకల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్ సాగర్ రావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ చేతుల మీదుగా కానుకలను పంపిణీ చేశారు. పట్టణ పరిధిలో 3,600 మంది ముస్లిం మహిళలకు చీర, బియ్యం, నెయ్యి పాలు, జీడిపప్పు, కిస్మిస్, చక్కెర, కర్జూర అందజేశారు. అనంతరం ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ ప్రతి ఏటా రంజాన్ మాసంలో ముస్లీమ్ పేద కుటుంబాలకు రంజాన్ కానుకను ఇస్తున్నట్లు చెప్పారు. కొక్కిరాల రఘుపతి రావు చారిటబుల్ ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి చిట్ల సత్యనారాయణ, పీసీసీ సభ్యుడు కొండా చంద్రశేఖర్, మున్సిపల్ ప్రతిపక్ష ఉప నాయకుడు మజీద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి తిరుపతి, పట్టణ అధ్యక్షుడు తూముల నరేష్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పెంట రజిత, బీసీ సెల్ జిల్లా చైర్మన్ వడ్డే రాజమౌళి పాల్గొన్నారు.

ఎన్‌హెచ్-63 బాధితులతో బీజేపీ చెలగాటం

- మూడు సార్లు మ్యాప్ విడుదల చేసిన వైనం
- ప్రజాభిప్రాయం లేకుండానే నోటిఫికేషన్ విడుదల
- మిషన్ భగీరథ సాకుతో ఒక వైపే భూ సేకరణ
- ఇప్పుడు ఎంపీ, ఎమ్మెల్యే లేఖ కావాలంటూ సూచన



నవతెలంగాణ-హాజీపూర్

జిల్లాలో నూతనంగ నిర్మిస్తున్న నాలుగు వరుసల 63వ జాతీయ రహదారి నిర్మాణంలో బాధితులతో బీజేపీ ప్రభుత్వం చెలగాటం ఆడుతోంది. ఇటీవల విడుదల చేసిన నోటిఫికేషన్‌లో రోడ్డు నిర్మాణం సరిగ్గా లేదని కేవలం ఒక పక్క మాత్రమే భూసేకరణ చేస్తుండడంతో చాలా మంది ఇండ్లు పూర్తిగా కోల్పోవాల్సి వస్తుంది. ఇందు కోసం బాధితులు ఇప్పటికే కేంద్ర రహదారుల శాఖ మంత్రి గట్కరీని కలిసి విన్నవించారు. గూడెంలో సర్వేను అడ్డుకొని ధర్నా నిర్వహించారు. దీంతో కదిలిన బీజేపీ లోకల్ ఎంపీ, ఎమ్మెల్యేలతో లెటర్ ప్యాడ్ తీసుకురావాలని బాధితులకు సూచించింది. కానీ ఎంపీ ఎమ్మెల్యేలు లెటర్ ప్యాడ్ ఇచ్చే అవకాశం లేదు. ఒక వైపు వారికి న్యాయం కోసం చూస్తే ఇంకో వైపు వారి న్యాయం జరిగే అవకాశం వుంది. బాధితుల చేతులు వారి నెత్తిన పెట్టింది బీజేపీ ప్రభుత్వం.

పరిహారం ఊసెలేదు

దేశ అభివద్ధిలో బాగంగా జాతీయ రహదారుల వెడల్పు చేస్తున్నమని చెబుతున్న కేంద్ర బీజేపీ ఆ విస్తరణలో ఇండ్లు భూములు కోల్పోయిన బాధితులకు తీరని అన్యాయం చేస్తుంది. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నుండి ఛత్తీస్గడ్ రాష్ట్రం జగ్దల్పూర్ వరకు జాతీయ రహదారుల సంస్థ నాలుగు వరుసల రోడ్డు నిర్మాణం చేపడుతుంది. దీని కోసం గత నెల 14న ఎన్ హెచ్ఏఐ నోటిఫికేషన్ విడుదల చేసింది. మంచిర్యాల జిల్లాలో గూడెం బ్రిడ్జి నుండి క్యాతన పల్లి వరకు 36 కిలోమీటర్ల మేర భూసేకరణ కోసం ఏ సర్వే నంబర్‌లో ఎంత భూమి సేకరిస్తారో నోటిఫికేషన్‌లో పొందుపర్చారు. దీంతో పాటు ఓ మ్యాప్ విడుదల చేశారు. దీని ప్రకారం లక్షెట్టిపేట్ పట్టణంలో బై పాస్ కాకుండా పట్టణం మధ్యలో నుంచి, గుడిపేట్ నుంచి ముల్కళ్ల వరకు మిషన్ భగీరథ పైప్ లైన్ పేరుతో రోడ్డుకు ఒక వైపే భూసేకరణ చేస్తున్నారు. ఒక వైపే భూసేకరణతో కొందరు పూర్తిగా వారి ఇండ్లు కోల్పోవాల్సి వస్తుంది. వారికి ఎంత పరిహారం ఇస్తుందో ఇప్పటికీ తెలపకుండనే సర్వే నిర్వహిస్తుంది. కోల్పోతున్న ఇంటి కి, భూమికి ఇతర వ్యాపార, వాణిజ్య సముదాయాలకు ఏ ప్రాతిపదికన పరిహారం ఇస్తారో చెప్పిన తరువాతే సర్వే చేయాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

బీజేపీ రాజకీ ఎత్తుగడ

ఎన్‌హెచ్ఏఐ విడుదల చేసిన మ్యాప్, నోటిఫికేషన్‌లో రోడ్డుకు ఒక వైపు ఎక్కువ ఫీట్లలో విస్తరణ జరుగుతుంది. దీంతో బాధితులు ఎక్కువ మొత్తంలో నష్టపోవాల్సి వస్తుంది. కొందరి ఇండ్లు పూర్తిగా కోల్పోవాల్సిన పరిస్తితి ఏర్పడింది. దీనికి గత వారం నాగపూర్‌లో గట్కరీ నీ కలిసిన బాధితులు. మంగళవారం గట్కరీ కార్యాలయం నుంచి బాదితులకు సమాచారం అందింది. స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేల నుండి రెండు వైపులా సమానం భూ సేకరణ జరపాలని ధృవీకరిస్తూ ఒక లెటర్ ప్యాడ్ తీసుకురమ్మని సమాచారం అందింది. అయితే ఒక వైపు మిషన్ భగీరథ మెయిన్ పైప్ లైన్ వుండడం అది కూడా ప్రజల సొమ్మే కాబట్టి దానిని తొలగించమని ఎంపీ, ఎమ్మెల్యే చెప్పని పరిస్తితి. ఇప్పటి వరకు పైప్ లైన్ ఉందని అందుకే మా ఇండ్లు పోతలేవని ధీమాతో ఉన్న వారు. ఇపుడు రెండు వైపులా సమానం భూసేకరణ చేస్తే వారి ఇండ్లు కోల్పోవాల్సి వస్తుంది. అందుకు వారు కూడా ఉద్యమించే అవకాశం ఉన్నందున ఎంపీ ఎమ్మెల్యేలు ఎటు తేల్చుకోలేని పరిస్తితిలో ఉన్నారు. బాధితులు చేతులు వారి తలల పై పెట్టి బీజేపీ పొలిటికల్ మైండ్ గేమ్‌కు తెరలేపింది.

మూడోసారి అధికారంలోకి రావడం ఖాయం

- గతంలో అసమర్థ పాలన సాగింది
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బాల్క సుమన్
- చెన్నూర్ నియోజకవర్గ ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-కోటపల్లి

రానున్న ఎన్నికల్లో మూడోసారి రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి రావటం ఖాయమని, జాతీయ స్థాయిలో సీఎం కేసీఆర్ సత్తా చాటుతారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. గురువారం చెన్నూర్ పట్టణంలోని ఎంఆర్ఆర్ గార్డెన్‌లో బాల్క సుమన్ అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల అసమర్థ పాలనతో చెన్నూర్ నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు ఈ ప్రాంత వనరులను ఉపయోగించుకుని వారి జేబులు నింపుకున్నారే తప్ప ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. ప్రస్తుతం సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఎన్నడు లేని అభివృద్ధిని నియోజకర్గ ప్రజలు చూస్తున్నారని అన్నారు. అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలోనే రైతాంగానికి 24 గంటల ఉచిత కరెంటు ఇవ్వడంతో ఇప్పుడు రైతులు ఎంతో ఆనందంగా పంటలు సాగు చేసుకుంటున్నారని గుర్తు చేశారు. జనగామ, సిర్సా, పుల్లగామ, రొయ్యలపల్లి, వెంచపల్లి గ్రామ ప్రజలు వర్షాకాలంలో తుంతుంగా వాగు వల్ల పడే కష్టాన్ని చూసి ఆరు నెలల వ్యవధిలోనే వంతెన పూర్తి చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదని అన్నారు. కోటపల్లి మండలాన్ని అన్నివిధాల అభివృద్ధి పరిచామని, సీఎం కేసీఆర్‌కు మండల ప్రజలు రుణపడి ఉన్నారన్నారు. ప్రతి గ్రామం లోని పాఠశాలలకు మన ఊరు-మన బడి కార్యక్రమం ద్వారా పాఠశాల రూపురేకలు మార్చామన్నారు.

కాంగ్రెస్, బీజేపీలను తరిమి కొట్టాలి

రాష్ట్రంలో మత విద్వేశాలు సృష్టించి బీజేపీ నీచ రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. గతంలో రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ నాయకులు బయభ్రాంతులకు గురి చేసేవిదంగా తప్పుడు ప్రచారం చేస్తూ తమ ఉనికి చాటుకునే ప్రయత్నం చేస్తోందని అన్నారు. ఎన్నడు లేని విదంగా పాత యాత్రలు చేపట్టి ప్రజలను తప్పుతోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ హాయంలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ పాద యాత్రలు చేపట్టాలని సూచించారు. రాబోవు ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ నాయకులకు ఓటు అనే ఆయుధంలో బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, ఎమ్మెల్సీ దండే విటల్, జడ్పీ చైర్‌పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి, జిల్లా ఇన్‌చార్జి నారదాసు లక్ష్మణ్‌రావు, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేణిగుంట ప్రవీణ్ పాల్గొన్నారు.

ఐకేపీ వీఓఏల వంటావార్పు



నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్‌లో వీఓఏలు చేపట్టిన సమ్మెలో భాగంగా గురువారం నాల్గవ రోజు వంటావార్పు చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ముంజం ఆనంద్ కుమార్ మద్దతు తెలిపి మాట్లాడారు. వీఓఏలకు ఉద్యోగ భద్రత కల్పించి, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, ఐడి కార్డులు ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో గత 20 సంవత్సరాల నుండి గ్రామ స్థాయిలో 18,000 మంది వీఓఏలు పనిచేస్తున్నారని తెలిపారు. మహిళా సంఘాలు ఏర్పాటు చేయించడం, ప్రభుత్వం ఇచ్చిన అప్పులను తిరిగి చెల్లించేలా ప్రోత్సహించడం, లావాదేవీల పుస్తకాలను నిర్వహించటం, ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయడం తదితర పనులు నిరంతరం చేస్తుంటారన్నారు. ఇంత చేసినా వీరికి ప్రభుత్వ ఇచ్చే గౌరవ వేతనం రూ.3,900 మత్రమేనని, చాలీచాలని వేతనంతో కాలం వెల్లదీస్తున్నారని అన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రభత్వం దిగివచ్చేవరకు సమ్మే విరమించేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో వీఓఏల సంఘం జిల్లా కార్యదర్శి సిరిశెట్టి శ్రీనివాస్‌గౌడ్, జాడే ధనరాజ్, ముత్తినేని అంకయ్య చిట్యాల సురేష్, చంకపురి మోహన్, రత్నం శ్రీనివాస్, వనిత, పొన్న గీత, సంధ్య, లలిత, రజిత, కళ్యాణి, అంజలి పాల్గొన్నారు.

తాండూర్ : న్యాయమైన డిమాండ్ల సాధనకు వీఓఏలు చేపట్టిన సమ్మెకు గురువారం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నాతారి స్వామి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వీఓఏల దీక్ష శిబిరానికి వెళ్లి సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో వేమనపల్లి మండల అధ్యక్షులు సాబీర్, డీసీసీ సభ్యుడు రాంచందర్, బ్లాక్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ కుబీడే నాజేష్ పాల్గొన్నారు.

వేమనపల్లి : మండల కేంద్రంలో వీవోఏలు చేస్తున్న నిరాహార దీక్షకు మద్దతుగా సోమవారం బెల్లంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ నాయకులు నాతరీ స్వామి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో వేమనపల్లి మండల అధ్యక్షులు సాబీర్ అలీ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కుబీడే శ్రీనివాస్, ఇగురం జగన్, మహేష్, కుబీడే భాస్కర్, ఓబీసీ జిల్లా కో -చైర్మన్ బండి లక్ష్మణ్, ఖలీల్, నర్సయ్య, సమ్మి రెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ జోక్యంతోనే సింగరేణి ప్రయివేటీకరణ

- బీఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య



నవతెలంగాణ-నస్పూర్

రాష్ట్ర ప్రభుత్వ జోక్యంతో సింగరేణి సంస్థ ప్రయివేటీ కరణకు అడుగులు పడుతున్నాయని బీఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య ఆరోపించారు. గురువారం శ్రీరాంపూర్ ఏరియా ఎస్ఆర్పి-1 సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం బీఎంఎస్ ఏరియా కార్యదర్శి నాతాడి శ్రీధర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన గేటు మీటింగ్ లో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం 51 శాతం వాటా నేపథ్యంలో రాజకీయ జోక్యంతోనే సింగరేణి సంస్థలో అన్ని విభాగాలను ప్రయివేటీకరణ చేయడం వెంటనే మానుకోవాలని డిమాండ్ చేశారు. 2014 నుండి 2022 వరకు సింగరేణి వ్యాప్తంగా ఎన్ని భూగర్భ గనులు మూసివేత, గనులలో ఎన్ని విభాగాల్లో ప్రయివేటీకరణ చేశారు, అలాగే డిపార్ట్మెంట్‌ల ఎత్తివేత, కార్మికుల సంఖ్య కుదింపు అన్నింటిపైన తక్షణమే శ్వేతా పత్రం విడుదల చేయాలని కోరారు. నిధుల మళ్లింపుపై విజిలెన్స్ విభాగాల ద్వారా దర్యాప్తు జరిపించాలని, 2022-23 ఆర్థిక సంవత్సరానికి సాధించిన ఉత్పత్తి, వచ్చిన టర్నోవర్‌పై శ్వేతా పత్రం విడుదల చేయాలని అన్నారు. వచ్చిన టర్నోవర్‌పైన వాస్తవ లాభాలను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కేంద్ర కమిటీ సభ్యులు మాదాసు రవీందర్, మంచినీళ్ల స్వామి, భూపెల్లి రమేష్, రామగిరి పురుషోత్తమ చారి, రాజ్ కుమార్, మంద కమలాకర్, కాంపల్లి తిరుపతి, పాగిడి శ్రీకాంత్, కషావెన సంపత్, అరుణ్, బానోతు రంజిత్ కుమార్, నగేష్ పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిపై అవగాహన

నవతెలంగాణ-కాసిపేట

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుష్టు వ్యాధిపై వైద్య సిబ్బందికి స్టేట్ శాంపిల్ సర్వే అసైన్మెంట్ అధికారులు అవగాహన కల్పించారు. ముందుగా ఆసుపత్రిలోని కుష్టు వ్యాధికి సంబంధించిన రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించారు. అనంతరం అవగాహన సదస్సు నిర్వహించి కుష్టు వ్యాధి లక్షణాలు, చికిత్స విధానంపై వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి రవికిరణ్, సూపర్‌వైజర్ శేఖర్ పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి అమరులకు నివాళి

కాసిపేట : మండలంలోని దేవాపూర్ నాయకపుగూడలో గురువారం ఆదివాసీ నాయక్ పోడ్ సేవా సంఘం ఆధ్వర్యంలో ఇంద్రవెల్లి అమరులకు నివాళ్లర్పించారు. అమరుల స్థూపం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయక్ పోడ్ సేవా సంఘం రాష్ట్ర కోశాధికారి కొమ్ముల బాపు, సాంస్కృతిక కార్యదర్శి రెడ్డి లక్ష్మణ్, ఎస్ఎఫ్ఎస్ఐ జిల్లా కార్యదర్శి కొమ్ముల రజిత, మేకల సునీల్, బుర్ర మనోజ్, సంద్ర మహేశ్, కొమ్ముల సంజీవ్, మేకల రమేశ్ పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చలేదని కన్వెయన్స్ డ్రైవర్ల సమ్మె

నవతెలంగాణ-నస్పూర్

శ్రీరాంపూర్ డివిజన్ పరిధిలో పనిచేస్తున్న కాంటాక్ట్ కన్వెయన్స్ డ్రైవర్లకు జీఎం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ గురువారం విధులు భహిష్కరించి సమ్మె చేపట్టారు. సీఐటీయూ మంచిర్యాల జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్, కాంట్రాక్ట్ కార్మిక సంఘం(సీఐటీయూ) బెల్లంపల్లి రీజినల్ కార్యదర్శి దూల శ్రీనివాస్ సమ్మెను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కన్వేయన్స్ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని గత నెల చేసిన రిలే నిరాహార దీక్షకు స్పందించిన ఏరియా జీఎం 12 డిమాండ్లను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి రెండు నెలలు కావస్తున్నా ఇప్పటివరకు ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని, తొలగించిన కార్మికుని విధుల్లోకి తీసుకోలేదని, అలాగే ఆసుపత్రి బుక్స్ గాని వేతనాల సమస్య గాని ఇతర సమస్యలు కూడా పరిష్కరించ లేదని పేర్కొన్నారు. దీనిపై అనేకమార్లు జీఎంని కలిసినా ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. దీంతో కార్మికులలో చాలా అసంతృప్తి పెరుగుతుందని, కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సమ్మె చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికైనా ఏరియా జీఎం స్పందించి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కన్వియన్స్ డ్రైవర్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు తిరుపతి, శివ, నాయకులు సతీష్, వై శ్రీనివాస్, సంతు, శ్రీను, శ్రీకాంత్, లక్ష్మణ్, వినోద్ పాల్గొన్నారు.

మండల అభివృద్ధిపై సమీక్షా సమావేశం

నవతెలంగాణ-కాసిపేట

మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీడీఓ ఎంఏ అలీం కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీల్లో చేపడుతున్న అభివృద్ధి పనులు వివరాలు, పని తీరును అడిగి తెలుసుకున్నారు. క్రీడా ప్రాంగణాల్లో ఏర్పాట్లను పూర్తి చేయాలని సూచించారు. ఈజీఎస్ పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సూచించారు. గ్రామ పంచాయతీల్లో చేపట్టే పనులపై సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ నాగరాజు, కార్యదర్శులు, ఈజీఎస్ ఎ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాలు పెంచుకోవాలి

- పరిశ్రమలు స్థాపించేందుకు ప్రోత్సహించాలి
- ఆసిఫాబాద్ కలెక్టర్ బొర్కాడే హేమంత్

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో ఔత్సాయిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం ద్వారా పరిశ్రమలను స్థాపించి ఉపాధి అవకాశాలను పెంచే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆసిఫాబాద్ కలెక్టర్ బొర్కడే హేమంత్ అన్నారు. గురువారం జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సభ్యులతో వివిధ శాఖల ద్వారా జారీ చేయబడే అనుమతులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పరిశమల స్థాపనకు టీఎస్ ఐ పాస్ ద్వారా వివిధ శాఖలు అనుమతులను నిర్ధేశిత గడువులోగా జారీ చేయాలని తెలిపారు. టి-ఫైడ్ పథకం ద్వారా 2 యూనిట్లకు పెట్టుబడి రాయితీ 7 లక్షల 32 వేల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తూ జిల్లాలో పరిశ్రమల స్థాపనతో అభివృద్ధి చెందేలా కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి రఘు, విద్యుత్ శాఖ ఎస్ఈ వాసుదేవ్, జిల్లా రవాణా అధికారి లక్ష్మి జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి మణెమ్మ, ఎల్‌డీఎం హనుమంతరావు, పాల్గొన్నారు.

ఆదివాసుల త్యాగాలు వెలకట్టలేనివి

- తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు కొట్నాక విజయ్
- ఘనంగా ఆదివాసి అమరవీరుల సంస్మరణ దినోత్సవం



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఆదివాసీ అమరవీరుల త్యాగలు వెలకట్టలేనివని తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు కోట్నాక విజయ్ అన్నారు. ఇంద్రవెల్లి ఘటన 42 సంవత్సరాల క్రితం అమరులైన ఆదివాసి లను స్మరించుకుంటూ జిల్లా కార్యాలయంలో అమరవీరుల స్తూపానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంద్రవెల్లి ఘటనలు 13 మంది ఆదివాసీలు చనిపోయినట్లు అప్పటి ప్రభుత్వం తెలిపినప్పటికీ అంతకంటే ఎక్కువగా ఆదివాసీలు ప్రాణాలు కోల్పోయారన్నారు. 42 ఏళ్లుగా ఇంద్రవెల్లి ఘటన ఆదివాసి గుండెల్లో మాయని మచ్చగా మిగిలిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఇంద్రవెల్లి అమరవీరుల సంస్మరణ దినాన్ని అధికారికంగా నిర్వహిస్తామని అప్పట్లో అధికార పార్టీ నేతలు మాటలు చెప్పడం మినహా ఆచరణ సాధ్యం కావడం లేదని అన్నారు. తెలంగాణ ఏర్పడ్డాక కూడా అమరవీరులకు నివాళులర్పించేందుకు పరిమిత సంఖ్యలోనే పోలీసులు అనుమతులిస్తున్నారని, భారీ ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించరాదంటూ రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీ అమరులను విస్మరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కోవ విజయ్ కుమార్, నాయకులు మురళీధర్, కమలకర్, శ్రీనాథ్, రమేశ్ పాల్గొన్నారు.

కంటి వెలుగు గొప్ప కార్యక్రమం

- మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య

నవతెలంగాణ-మంచిర్యాల

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో కంటి వెలుగు గొప్ప పథకమని మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య అన్నారు. తాను ప్రాతినిధ్యం వహించే పాత మంచిర్యాల ఎనిమిదవ వార్డులో కంటి వెలుగు శిబిరం ముగింపు సందర్భంగా గురువారం వైద్య సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి చూపు ఉంటేనే ప్రతి ఒక్కరికి మేలు జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బొలిశెట్టి కిషన్, రైతు సంఘం మండల కన్వీనర్ తూముల వెంకటరామయ్య, ఎనిమిదవ వార్డు అధ్యక్షులు వేముల గురువయ్య, బీఆర్ఎస్ నాయకులు పెంట తిరుపతి, ఓడ్నాల రవీందర్, ధరణి చంద్రయ్య, కాటం రాజేష్, చెట్టి శ్రీనివాస్, పెంట ప్రదీప్, రమేష్ యాదవ్, ధరణి శ్రీనివాస్ ఆరె మల్లేష్, తోట తిరుపతి, కొల్లూరి సుదీర్, అల్లి సతీష్, పెంట రమేష్, నిమ్మరాజుల కుమార్, మాదాసు మహేష్ పాల్గొన్నారు.

ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ

నవతెలంగాణ-జన్నారం

అవుట్ టచ్ మ్యాప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని రాంపూర్, తిమ్మాపూర్ గ్రామాలకు చెందిన 14 మందికి ఉచిత కుట్టు మిషన్లను పంపిణీ చేసినట్లు ఆ సంస్థ సెక్రటరీ, పాల్ వింగ్ కెరలోవిన్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రెండు గ్రామాలకు చెందిన 14 మంది యువతులకు ఉచితంగా కుట్టు శిక్షణను అందించి వారికి ఉచితంగానే కుట్టు మిషన్లు అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో రాంపూర్, తిమ్మాపూర్ గ్రామాల సర్పంచ్‌లు అలుగునూరి సులోచన రవి, జాడి గంగాధర్, పాస్టర్ బెసలీ పాల్గొన్నారు.

అవసరంలేని వస్తువుల అమ్మకం

నవతెలంగాణ - కౌటాల



మండల కేంద్ర గ్రామ పంచాయతీ పరిధిలో అవసరంలేని వస్తువులను మేనేజ్‌మెంట్ కింద కలెక్షన్ చేయబడిన ప్లాస్టిక్ సీసాలను అమ్మి పంచాయతీ ఆదాయాన్ని సమకూర్చుకుంది. సర్పంచ్ ఒజ్జెల మౌనీష్, ఉప సర్పంచ్ పసునూరి తిరుపతి ఆధ్వర్యంలో పంచాయతీ పరిధిలో గల్లీల్లో ఉన్న ప్లాస్టిక్ చెత్త, మద్యం, ఇతర సీసాలు వృథా పోనివ్వకుండా వాటిని జమచేసి అమ్మడంతో పంచాయతీకి రూ.5వేల నగదు ఆదాయం వచ్చినట్టు కార్యదర్శి సాయికృష్ణ తెలిపారు. పంచాయతీలోని అన్ని వార్డుల్లో ఎలాంటి వృథా వస్తువులు లేకుండా పారిశుధ్య పనులు నిర్వహిస్తున్నట్టు, పంచాయతీని స్వచ్ఛ పంచాయతీగా మార్చేందుకు ఎప్పటికప్పుడు పనులు చేస్తున్నట్టు తెలిపారు.

కారుణ్య నియామకాల కోసం ఇంటర్వ్యూలు

నవతెలంగాణ - రెబ్బెన



సింగరేణి ఉద్యోగం చేస్తూ మెడికల్ ఇన్‌వాలిడేట్ అయిన ఉద్యోగుల వారసులకు బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి జీఎం కార్యాలయంలో గురువారం ఇంటర్వ్యూ నిర్వహించారు. ముగ్గురు కారుణ్య నియామక అభ్యర్థులు కాగా ఒకరు ఎల్ఎస్‌పీ(ఏకమొత్తంలో లభించే రూ.25 లక్షల) కోసం హాజరయ్యారు. ఇంటర్వ్యూలో భాగంగా ఎస్ఓటు జీఎం గుప్తా అభ్యర్థులు, వారి కుటుంబీకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ఐ లక్ష్మణ్‌రావు, డీజీఎం (సీహెచ్‌పీ) జాడె భీంరావు, డిప్యూటీ టీఎం రెడ్డిమల్ల తిరుపతి పాల్గొన్నారు.

ఐకేపీ వీఓఏల వంటావార్పు



నవతెలంగాణ-కాగజ్‌నగర్

తమ సమస్యలు పరిష్కరించాలని ఐకేపీ వీఓఏలు చేస్తున్న సమ్మె గురువారం నాటికి నాలుగో రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా వీఓఏలు వంటావార్పు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ముంజం ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన అప్పులను తిరిగి చెల్లించేలా ప్రోత్సహించడం, లావాదేవీల పుస్తకాలను నిర్వహించడం. ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయడం తదితర పనులను నిరంతరం చేస్తున్నా ప్రభుత్వం వీరికి కేవలం రూ. 3,900 మాత్రమే చెల్లిస్తోందని అన్నారు. చాలీచాలని వేతనాలతో ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వీరి సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి సిరిశెట్టి శ్రీనివాస్, వీఓఏలు ధన్‌రాజ్, అంకయ్య, చిట్యాల సురేష్, మోహన్, రత్నం శ్రీనివాస్, వనిత, పొన్న గీత, సంధ్య, లలిత, రజిత, కళ్యాణి, అంజలి పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు, నోట్ బుక్స్ పంపిణీ



నవతెలంగాణ-బేల

బేల మాజీ సర్పంచ్ మస్కె తేజ్‌రావ్ జన్మదిన సందర్భంగా రంజాన్‌ను పురస్కరించుకొని ముస్లిములకు గురువారం నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి నివాళ్లర్పించి అందరి సమక్షంలో కేక్ కట్ చేశారు. అనంతరం జూనోని గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పెన్నులు, నోట్ బుక్స్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మస్కె తేజరావ్ మాట్లాడుతూ తన జన్మదినం సందర్భంగా పేద కుటుంబాలకు నిత్యావసర సరకులు, విద్యార్థులకు బుక్స్, పెన్నులు పంపిణీ చేశామన్నారు. జన్మదిన వేడుకలు విద్యార్థుల మధ్యలో జరుపుకోవడం ఎంతో సంతృప్తి నిచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో మనియార్‌పూర్ సర్పంచ్ వాడ్కర్ తేజ్‌రావ్, జునోని సర్పంచ్ వివేక్, సంజయ్ నిపుంగే, షకీల్‌ఖాన్, మిలింద్ కాంబ్లే, బేల యూత్ సభ్యులు పాల్గొన్నారు.

ఎండల తీవ్రతపై కళాజాతా ప్రదర్శన

నవతెలంగాణ-ఖానాపూర్‌రూరల్

మండుతున్న ఎండల నుండి ప్రజలకు హానీ కలగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో కళాజాతా ప్రదర్శన నిర్వహించారు. గురువారం మండలంలోని సత్తెనపల్లి గ్రామంలో ఈ ప్రదర్శన జరిగింది. ఆటపాటలతో ఎండల తీవ్రతపై విడమర్చి చెప్పారు. వేసవి తాపానికి వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ద్రవ పదార్థాలు ఎక్కువ తీసుకోవాలని పాటల ద్వారా బృందం సభ్యులు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బృందం సభ్యులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

వ్యవసాయాధికారుల రివ్యూ సమావేశం

నవతెలంగాణ-నేరడిగొండ

మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య ఆధ్వర్యంలో వ్యవసాయ డివిజనల్ పరిధిలోని బోథ్, నేరడిగొండ, బజార్‌హత్నూర్ మండలాల వ్యవసాయ అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానాకాలం సీజన్‌కు రైతులను సన్నద్ధం చేయాలని సూచించారు. వేసవి దుక్కులు దున్నుకోవాలన్నారు. రైతులకు నకిలీ విత్తనాల గురించి అవగాహన కల్పించాలన్నారు. వ్యవసాయ శాఖ పథకాలు, సలహాలు సూచనలను రైతులకు సరైన సమయంలో అందించి, సంబంధిత పోర్టల్‌లో నమోదు చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బోథ్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీధర్ స్వామి, నేరడిగొండ ఏవో బి. భాస్కర్, బోథ్ ఏవో విశ్వమిత్ర, మూడు మండలాల విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

కార్యవర్గం ఏకగ్రీవం

నవతెలంగాణ-ఖానాపూర్ రూరల్

మండలంలోని సత్తెనపల్లి గ్రామ అభివృద్ధి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం గ్రామస్తుల సమక్షంలో ఎన్నిక జరగగా అధ్యక్షుడిగా పందిరి రాజన్న, ప్రధాన కార్యదర్శిగా సల్కం స్వామి, ఉపాధ్యక్షునిగా బుర్ల గంగాధర్, కార్యదర్శిగా లెక్కల రాజకుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన కమిటీని గ్రామస్తులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో అల్లి రాజమల్లయ్య, దామెర శ్రీనివాస్, గణేష్, శివకుమార్, అమృనాయక్, అల్లి మల్లేష్ పాల్గొన్నారు.

బ్యాంకు లావాదేవీలపై అవగాహన

నవతెలంగాణ - కౌటాల



మండలంలోని గుండాయిపేట్ గ్రామంలో బ్యాంకు లావాదేవీలపై ఖాతాదారులకు తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ నరసింహస్వామి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన పథకాల గురించి వారికి వివరించారు. 18 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల వయసు గల వారు రెండు పథకాలను అందరు కలిగి ఉండాలని సూచించారు. 18 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల వరకు సురక్షా బీమా యోజన పథకాన్ని కలిగి ఉండాలని ఖాతాదారులకు సూచించారు. సురక్షా బీమా పథకానికి సంవత్సరానికి గాను రూ.20 ప్రీమియం చెల్లించి రూ.రెండు లక్షల ప్రమాద బీమా పొందవచ్చుని, అలాగే జీవనజ్యోతి బీమా యోజన పథకంలో రూ.436 ప్రీమియం చెల్లించి రూ.రెండు లక్షల సాధారణ ప్రమాద బీమా పొందవచ్చుని తెలిపారు. ఈ పథకంలో చేరడానికి తెలంగాణ గ్రామీణ బ్యాంకులో జమ ఖాతా ఉంటే సరిపోతుందని, అందులో డబ్బులు నిల్వ ఉంచుకోవడం వల్ల ప్రతి సంవత్సరం దానికదే రెన్యూవల్ అవుతూ పోతుందని సూచించారు. కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు అకౌంటెంట్ రాజేష్, వైగాం సీఎస్‌పీ ప్రకాష్, గుండాయిపేట్ ఉప సర్పంచ్ చాప్లె లహంచు, కార్యదర్శి తిరుపతి, ఖాతాదారులు పాల్గొన్నారు.

గిరిజన మృతవీరులకు ఘన నివాళులు

- తండోపతండాలుగా తరలివచ్చిన ఆదివాసులు
- జనసంద్రంగా మారిన ఇంద్రవెల్లి
- హాజరైన ఎంపీ సోయం బాపురావు

నవతెలంగాణ- ఇంద్రవెల్లి



ఇంద్రవెల్లి జన సంద్రమైంది. వివిధ గ్రామాలు, పల్లెల నుంచి తండోపతండాలుగా తరలివచ్చిన ఆదివాసీ గిరిజనులు, గిరిజనేతరులు గిరిజన మృతవీరుల స్థూపం వద్ద ఘన నివాళులర్పించారు. ఆదివాసీ సంఘాలు, తుడుందెబ్బ, ఆదివాసులు ఇంద్రాదేవీ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి సంప్రదాయ వాయిద్యాల నడుమ ప్రధాన రహదారి మీదుగా పోలీసు పహారాతో అమరవీరుల స్థూపం వద్దకు చేరుకున్నారు. స్థూపం ఆవరణలో నూతన జెండాను ఎగురవేశారు. అక్కడ వారి ఆచారం, సంప్రదాయ పద్ధతిలో పూజలు చేసి నివాళులర్పించారు. అనంతరం స్థూపం వద్ద నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అమరులకు జోహార్ అంటూ నినాదాలు చేశారు. ఎంపీ సోయం బాపురావు హాజరై మృతవీరులకు ఘన నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో మాట్లాడారు. 42ఏండ్ల క్రితం ఆదివాసులు జల్, జంగిల్, జమీన్ కోసం తమ ప్రాణాలు అర్పించారని గుర్తుచేశారు. కానీ ఇప్పటి వరకు వారి సమస్యలు పరిష్కారం కాలేదని మండిపడ్డారు. రానున్న జులైలోపు కేసీఆర్ ప్రభుత్వం పోడు భూములకు హక్కుపత్రాలు ఇవ్వకపోతే మరో ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. పోడు సమస్యపై ఈ నెల 26న జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వెడ్మ బొజ్జు మాట్లాడుతూ అమరవీరుల ఆశయాలు నెరవేరాలంటే పార్టీలతో సంబంధం లేకుండా పోరాడాల్సిన అవసరం ఉందని తెలిపారు. పోడు వ్యవసాయం చేస్తున్న అర్హులందరికీ హక్కు పత్రాలివ్వాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 3ను అమలు చేయాలని టీఏజీఎస్, విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో బ్యానర్‌లను ప్రదర్శిస్తూ అమరవీరుల స్థూపం వద్దకు చేరుకున్నారు.

తరలివచ్చిన జనం ..!

ఇంద్రవెల్లి మృతవీరుల స్థూపం వద్ద ఆదివాసీ గిరిజనులు, గిరిజనేతరులు నివాళులర్పించారు. వివిధ ప్రాంతాల నుంచి ఉదయమే బయలుదేరి స్థూపం వద్దకు చేరుకున్నారు. స్థూపం వద్ద ఘన నివాళులర్పించి ఆనాటి ఘటనను స్మరించుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి జనం భారీ సంఖ్యలో తరలిరావడంతో ఆ ప్రాంతం జనసంద్రంలా మారింది. ఉట్నూర్ డీఎస్పీ నాగేందర్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటుచేశారు. ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, మహిళా కమిషన్ సభ్యురాలు ఈశ్వరీబాయి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్ స్థూపం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బొంత ఆశారెడ్డి, మానవ హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి ఆత్రం భుజంగ్‌రావు, తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు బుర్సా పోచయ్య, తొడసం నాగోరావు, సిడాం భీంరావు, సెడ్మకి సీతారాం, తుకారాం, పుష్పలత, పుర్క బాపురావు పాల్గొన్నారు.





నిధులు మంజూరు చేయాలని సర్పంచుల ధర్నా

నవతెలంగాణ-అదిలాబాద్‌టౌన్



బిల్లులు మంజూరు చేయాలని సర్పంచులు బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్ ఆధ్వర్యంలో ట్రెజరీ కార్యాలయం ముందు ఉరి తాళ్లతో గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పాయల్ శంకర్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీల పరిస్థితి ఘోరంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం పంచాయతీల అభివృద్ధికి నిధులు విడుదల చేస్తే ఆ నిధులను సర్పంచులకు తెలియకుండా దొడ్డిదారిన మళ్లించుకున్నారన్నారు. గ్రామపంచాయతీలు సానిటైజేషన్ కార్మికులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నాయన్నారు. నీటి పన్ను, ఆస్తిపన్ను రూపంలో వసూలవుతున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం తీసేసుకుంటోందని తెలిపారు. సర్పంచులు సొంత డబ్బుతో పనులు చేయించి కార్మికులకు జీతభత్యాలు ఇచ్చి పంచాయతీలను నడిపిస్తున్నారన్నారు. సకాలంలో నిధులు అందక పదుల సంఖ్యలో సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. మిగతా సర్పంచులు కూడా అదే బాటలో నడిచేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో సర్పంచులు మయూర్ చంద్ర, బోయర్ విజయ్, అస్తక్, ఉజ్వల రతన్‌రెడ్డి, రాకేష్, గజానన్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించే దిశగా 'సమ్మర్ స్పార్కిల్స్ 2023'

- మంచిర్యాల కలెక్టర్ బదావత్ సంతోష్



నవతెలంగాణ-మంచిర్యాల

విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాలను పెంపొందించే దిశగా తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ-హైదరాబాద్ ఆధ్వర్యంలో సమ్మర్ స్పార్కిల్స్ 2023 శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం నస్పూర్‌లోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆదిలాబాద్ జిల్లా సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ రీజనల్ కో-ఆర్డినేటర్ కొప్పుల స్వరూపారాణి, జిల్లా కో-ఆర్డినేటర్ రామాల బాలభాస్కర్‌తో కలిసి శిబిరాల సంబంధించి వాల్‌పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమ్మర్ స్పార్కిల్స్ 2023 శిబిరాలను జిల్లాలోని లక్షెట్టిపేట జూనియర్ కళాశాలలో విద్యార్థినులు, జైపూర్ జూనియర్ కళాశాలలో విద్యార్థుల కొరకు ఎంపిక చేయడం జరిగిందని, ప్రతి శిబిరంలో 200 మంది చొప్పున విద్యార్థినీ, విద్యార్థులకు వివిధ నైపుణ్యాలను నేర్చుకోవడానికి అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. శిబిరాలు ఈ నెల 22 నుండి మే 6వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని, 15 రోజుల పాటు సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ గురుకులాల విద్యార్థినులకు లక్షెట్టిపేటలో, విద్యార్థులకు జైపూర్లో శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, లక్షెట్టిపేట శిబిరంలో ఫోక్ ఆర్ట్స్, థియేటర్ ఆర్ట్స్, పబ్లిక్ స్పీకింగ్, లీడర్‌షిప్-జెండర్ సెన్సిటైజేషన్ అంశాలలో, జైపూర్ శిబిరంలో ఎక్స్ట్రార్డినరీ బూట్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో లక్షెట్టిపేట శిబిరం కోఆర్డినేటర్ ఎం. లలితకుమారి, మంచిర్యాల, మందమర్రి ప్రిన్సిపల్స్ కె. మోహన్, బి. ప్రేమారాణి, డిసిఓ కార్యాలయ పర్యవేక్షకులు యలమంచిలి శ్రీనివాస్‌రావు, లక్షెట్టిపేట కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కోటిచింతల మహేశ్వర్‌రావు పాల్గొన్నారు.

ఉపవాస దీక్షలతో సంపూర్ణ ఆరోగ్యం

నవతెలంగాణ-తాండూర్



రంజన్ మాసంలో చేసే ఉపాస దీక్షలు సంపూర్ణ ఆరోగ్యంతో పాటు సమైక్యతను పెంపొందిస్తాయని మాజీ మంత్రి గడ్డం వినోద్ వెంకటస్వామి అన్నారు. గురువారం మండల సీనియర్ నాయకులు ఎండి ఈసా ఆధ్వర్యంలో జమా మసీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రంజాన్ మాసంలో ముస్లిములు పాటించే ఉపవాస దీక్షలు దైవభక్తి, క్రమశిక్షణ, సంపూర్ణ ఆరోగ్యాన్ని అందిస్తాయన్నారు. ముస్లిములకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముచ్చర్ల మల్లయ్య, ఆరకూరి రాంచందర్, హరీష్, శ్రీనివాస్, సుంకరి చంద్రయ్య, చాంద్ పాషా, అజీజ్ ఖాన్, షకీల్, అజారొద్దీన్, శ్యామ్ పాల్గొన్నారు.

ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

అగ్నిమాపక వారోత్సవాలు గురువారంతో ముగిశాయి. వారం రోజులపాటు జిల్లావ్యాప్తంగా అగ్ని ప్రమాదాల నివారణపై విస్తృతంగా అవగాహన కల్పించారు. వారోత్సవాల ముగింపు సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని అగ్నిమాపక శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆ శాఖలో పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులని జిల్లా అగ్నిమాపకశాఖ అధికారి కేశవులు శాలువాలతో సత్కరించారు. అగ్ని ప్రమాదాల నివారణపై గతంలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఈ సందర్భంగా బహుమతులు ప్రధానం చేశారు. అప్రమత్తతోనే అగ్ని ప్రమాదాలను నివారించవచ్చని అగ్నిమాపక శాఖ అధికారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఎఫ్ఓ గోవర్ధన్‌రెడ్డి, ఎస్ఎఫ్ఎ శివాజీ సిబ్బంది పాల్గొన్నారు.

యువతకు క్రికెట్ కిట్స్ అందజేత

నవ తెలంగాణ - భీమిని

పోలీస్‌స్టేషన్ పరిధిలోని బిట్టురపల్లి, అక్కలపల్లి, రాజారాం గ్రామాలలో గురువారం బెల్లంపల్లి ఏసిపి సదయ్య, సీఐ జగదీష్ ఆధ్వర్యంలో ఎస్ఐ మహేందర్ కమ్యూనిటీ పోలీసింగ్ ప్రోగ్రాంలో భాగంగా యువతకు క్రికెట్ కిట్స్ అందించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ యువత చెడు మార్గాల్లో నడవకుండా ఏజెన్సీలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. యువత క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. క్రీడలు మానసిక ఉల్లాసం కలిగిస్తాయని, భవిష్యత్తులో క్రీడలతో స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎల్లాగౌడ్, ఏఎస్సై రాజన్న, హెడ్ కానిస్టేబుల్ సత్యం పాల్గొన్నారు.

ఉపాధి సామాజిక తనిఖీ ప్రజావేదిక

నవ తెలంగాణ - భీమిని

మండలంలోని 12 గ్రామపంచాయతీల్లో ఉపాధిహామీ ద్వారా చేపట్టిన పనులపై గురువారం సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. 2019-2023 డిసెంబర్ వరకు రూ.7.28కోట్ల ఖర్చుతో వివిధ రకాల పనులు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో 12వ సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. 10 బృందాలతో ఏప్రిల్ 15 నుండి 19వరకు డీఆర్పీలు, ఎస్ఆర్పీలు, వీఎస్‌లు గ్రామాల్లో పనులను తనిఖీ చేశారు. పనుల్లో అవకతవకలను వెల్లడించారు. ఈ సందర్భంగా డీఆర్డీవో శేషాద్రి మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో చేపట్టిన పనుల్లో అవకతవకలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పలు పనుల్లో తేడాలు కనిపించడంతో అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, సవరించుకోవాలని ఆదేశించారు. పనుల్లో నిర్లక్ష్యం వహించిన వారికి రూ.24వేల పెనాల్టీ విధించారు. రూ.9,11,122 రికవరీ చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీపీ పోతురాజుల రాజేశ్వరిలక్ష్మణ్, జడ్పీటీసీ పోతురాజుల గంగక్క, ట్రైనీ కలెక్టర్ గౌతమి, అడిషనల్ ఏపీడీ దత్తరావు, డీఎల్‌పీఓ ఫణిందర్‌రావు, కన్నెపల్లి ఎంపీడీఓ రాధాకృష్ణ, ఎంపీఓ సఫ్దార్ అలీ, ఏపీఓ భాస్కర్‌రావు, అంబుడ్స్‌మెన్ శివరాం, విజిలెన్స్ అధికారులు కిరణ్, సురేష్, స్టేట్ క్వాలిటీ అధికారి చంద్రశేఖర్, ఎస్ఆర్‌పి జీవన్, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-కడెం

తహసీల్దార్ కార్యాలయంలో లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే అజ్మీరా రేఖానాయక్ గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి చెక్కులు వరమన్నారు. కెసిఆర్ సారథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అద్భుతమైన సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతూ అనుదినం తెలంగాణను అభివృద్ధి పథంలో నడుపుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జొన్నల చంద్రశేఖర్ గుప్తా, జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, రైతుబంధు సమన్వయ సమితి మండల అధ్యక్షులు నల్ల జీవన్‌రెడ్డి, తహసీల్దార్ చిన్నయ్య, మాజీ ఎంపీపీ రాజేశ్వర్‌గౌడ్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు గొల్ల వేణుగోపాల్, సర్పంచ్‌లు బొడ్డు గంగన్న, జాడి రాజమణి ఇందుర్, కొప్పుల లక్ష్మి లచ్చన్న, ఆకుల బాలవ్వ లచ్చన్న, విజయ రాజన్న, సోషల్ మీడియా ఇంచార్జ్ ఎండీ హసీబ్ పాల్గొన్నారు.

మినీ విమానం చక్కర్లు

నవతెలంగాణ - కౌటాల

మండలంలోని పలు గ్రామాల్లో గురువారం చిన్న విమానం చక్కర్లు కొట్టింది. 10 రోజుల క్రితం మండలంలోని సాండ్‌గాం, వీరవెల్లి, పారిగాం తదితర గ్రామాల్లో ఇలాంటి చిన్న విమానమే సంచరించి వెళ్లింది. తాజాగా గురువారం గుండాయిపేట్, తుమ్మిహేటి, వీర్దండి, కౌటాల, తలోడి, గురుడుపేట, నాగెపెల్లి, విజయనగరం, గుడ్లబోరి గ్రామాల మీదుగా చిన్న విమానం నాలుగుసార్లు సంచరించింది. ఈ విమానం ఎందుకు సంచరించిందో ఎవరికి అర్థం కాలేదు. తాజాగా నాలుగులైన్ల రహదారి సర్వే కోసం లేదా మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలో గల సూర్జాగడ్ ప్రాంతంలోనిఐరన్ నిక్షేపాలు, బొగ్గు నిల్వలు ఉన్నందున రహదారి కోసం ఏరియల్ సర్వే నిర్వహించినట్టు తెలుస్తోంది. ఏదేమైనప్పటికీ 10 రోజుల వ్యవధిలో రెండు సార్లు చిన్న విమానం ఇండ్లకు అతితక్కువ ఎత్తులో వెళ్లడంతో పలువురు దాన్ని చూసేందుకు ఆసక్తి చూసారు. మరికొంత మంది యువకులు వీడియోలు తీసి స్టేటస్‌లు పెట్టుకున్నారు.

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

నవతెలంగాణ-జన్నారం

మండలంలోని చింతగూడ గ్రామానికి చెందిన లకావత్ సూరయ్య(45) అనుమానాస్పదంగా మృతి చెందాడు. బుధవారం రాత్రి నుంచి కనబడకుండా పోయాడు. కుటుంబీకులు ఎంత వెతికినా ఆచూకీ లభించలేదు. గ్రామ వాట్సాప్ గ్రూప్‌లో సైతం పోస్ట్ చేశారు. ఈ క్రమంలో గురువారం సాయంత్రం గ్రామ సమీపంలోని బావిలో శవమై తేలాడు. బావి పక్కనే ఉన్న విద్యుత్ వైర్లు తాకి మృతి చెందడా? లేక బావిలో పడేశారా? లేదంటే అతనే బావిలో పడి మృతి చెందాడా? అనే అనుమానాలు తలెత్తుతున్నాయి. ఎస్సై పి సతీష్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతిపై విచారణ చేపడుతున్నారు.

భవన నిర్మాణ కార్మికులకు శిక్షణ పూర్తి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలో న్యాక్ ద్వారా భవన నిర్మాణ కార్మికులకు, ప్లంబర్‌లకు 15 రోజుల పాటు ఉచిత శిక్షణ అందించారు. గురువారంతో శిక్షణ ముగియడంతో న్యాక్ భవనంలో ముగింపు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి భవన నిర్మాణ సహాయ కార్మిక అధికారులు రాజలింగు, వినోద్ పాల్గొని మాట్లాడారు. ఈ శిక్షణ కాలంలో వారికి రోజుకు రూ.300 చొప్పున 15రోజులపాటు రూ.4500 ఇచ్చామన్నారు. స్టేషనరీ, యూనిఫామ్, మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో న్యాక్ శిక్షకుడు ద్యావంత్ రమేష్, దీపక్ ఉన్నారు.

రక్త నమూనాల సేకరణ

నవతెలంగాణ - కౌటాల

మండలంలోని మొగడ్‌దగడ్ గ్రామంలో గురువారం 300 మందికి రక్త నమూనాలు సేకరించినట్టు వైద్యాధికారిని నవత తెలిపారు. మూడు టీంలుగా ఏర్పడి బోధకాలు వ్యాధి నివారణ కోసం రక్త నమూనాలు సేకరించినట్టు ఆమె తెలిపారు. బోధకాల వ్యాధికి కారణమయ్యే దోమ రాత్రి వేళల్లో సంచరిస్తుందని, గ్రామస్తులంతా ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ మురికినీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని వారికి సూచించారు. దోమలు సంచరించకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆమె తెలిపారు. బోధకాలు సోకిన వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మందుల వాడకం తదితరాల గురించి వివరించారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది ఉన్నారు.

నేడు మెగా జాబ్‌మేళా

నవతెలంగాణ- కాగజ్‌నగర్

ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం కాగజ్‌నగర్ పట్టణంలోని పటేల్ గార్డెన్‌లో మెగా జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు తెలిపారు. ఉదయం 10గంటలకు నిర్వహించే ఈ మెగా జాబ్‌మేళాకు ముందు ప్రముఖ హిప్నాటిస్ట్ శశికిరణ్ వ్యక్తిత్వ వికాసంపై ఉపన్యసిస్తారని పేర్కొన్నారు. నిరుద్యోగ యువత హాజరు కావాలని ఆయన సూచించారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎస్ఐ

నవతెలంగాణ - బెజ్జూర్

మండల కేంద్రంలోని మసీదులో గురువారం నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఎస్ఐ వెంకటేశ్, ఎంపీఓ రమేష్‌రెడ్డి పాల్గొన్నారు. ప్రభుత్వం నిర్వహించే ఇఫ్తార్ విందులో పాల్గొని ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. మత సామరస్యాలకు ప్రతీకగా రంజాన్ పండుగను నిర్వహించుకుంటారని వారు ఈ సందర్భంగా అన్నారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు బషరత్‌ఖాన్, బీఆర్ఎస్ నాయకుడు డోకె వెంకన్న, జావీద్ అలీ, నాహేర్ అలీ పాల్గొన్నారు.

పోగొట్టుకున్న ఫోన్లను బాధితులకు అందజేసిన ఎస్పీ

నవతెలంగాణ-అదిలాబాద్‌టౌన్

పడిపోయిన లేదా దొంగలించబడిన మొబైల్ ఫోన్లను త్వరితగతిన పట్టుకోవడానికి పోలీసు యంత్రాంగం పలు రకాల సాంకేతిక అంశాలను ఉపయోగిస్తుందని, దానికి తోడుగా అత్యాధునికంగా ప్రవేశపెట్టబడిన సెంట్రల్ ఈక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్ట్రార్ అనే వెబ్ సైట్ ద్వారా బాధితులు నేరుగా కానీ, పోలీస్ స్టేషన్‌కి వచ్చినట్లయితే సిబ్బంది ద్వారా కానీ సంబంధిత వివరాలను నమోదు చేస్తే వెంటనే ఫోన్ లభించే ఆస్కారం ఉందని జిల్లా ఎస్పీ డి ఉదయ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని వన్‌టౌన్, టూటౌన్‌లలో బాధితులు గత రెండు రోజుల క్రితం ఈ అప్లికేషన్ ద్వారా అభ్యర్థనను ప్రవేశపెడితే ఈ అధునాతన అప్లికేషన్ ద్వారా బాధితులకు 24 గంటలలో రెండు మొబైల్ ఫోన్లను తిరిగి అప్పగించడం జరిగిందని, ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఫిర్యాదుదారుడు ఎస్కే ఫిరోజ్ ఈ సంవత్సరం మార్చ్ పదిన ఆర్టీసీ బస్టాండ్‌లో తన మొబైల్ ఫోన్ చేయి జారిపడిపోయిందని కంప్లైంట్ చేయగా, సీఈఐఆర్ అప్లికేషన్‌లో ఈనెల 18న అభ్యర్థనను ప్రవేశపెట్టిన 19న మొబైల్ ఫోను లభించిన వ్యక్తి నుండి స్వాధీనం చేసుకుని, తిరిగి బాధితునికి గురువారం అప్పగించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఫిర్యాదుదారు పి.నీలేష్ స్థానిక వినాయక చౌక్‌లో ఈ సంవత్సరం జనవరి 6న వాహనం నడిపే క్రమంలో మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నాడు. సీఈఐఆర్ అప్లికేషన్‌లో ఈనెల 18న అభ్యర్థనను ప్రవేశపెట్టిన 19న లభించిన అభ్యర్థి నుండి మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని గురువారం బాధితునికి అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మొబైల్ ఫోన్ పడిపోయిన ఎడల లేదా దొంగలించబడిన చింత అవసరం లేదని, వెంటనే మీ వివరాల ద్వారా సీఈఐఆర్ వెబ్‌సైట్ ద్వారా కానీ, సంబంధిత పోలీస్ స్టేషన్ ద్వారా కానీ అభ్యర్థనను అందజేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ డీఎస్పీ వి ఉమేందర్, రెండో పట్టణ సీఐ కే పురుషోత్తం, ఒకటో పట్టణ సీఐ కే సత్యనారాయణ పాల్గొన్నారు.